## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:249 | గురువారం ఏప్రిల్ 9, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అమెరికా- ఇరాన్ సీజ్‌ఫైర్ ..

## స్పందించిన భారత్

- అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ (జమ్మంవటఅతీవ) ఒప్పందంపై భారత విదేశాంగ శాఖ సానుకూలంగా స్పందించింది. పశ్చిమాసియాలో శాంతిని కాంక్షిస్తూ భారత్ వ్యక్తం చేసిన ప్రధానాంశాలు ఇవే:
- భారత్ స్పందన - ముఖ్యాంశాలు:
- శాంతికి స్వాగతం: అమెరికా, ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించడాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. ఇది ఈ ప్రాంతంలో శాశ్వత శాంతికి పునాది వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.
- దౌత్యమే మార్గం: ఉద్రిక్తతలను తగ్గించుకోవడం, నిరంతర చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే ఏ సంఘర్షణకైనా పరిష్కారం లభిస్తుందని భారత్ తన పాత వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం: గత 40 రోజులుగా సాగుతున్న ఈ యుద్ధం వల్ల ప్రజలు ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రపంచ ఇంధన సరఫరా మరియు వాణిజ్య నెట్‌వర్క్‌లు తీవ్రంగా దెబ్బతిన్నాయని భారత్ గుర్తు చేసింది.

2లో..



# ఇరాన్‌కు ఆయుధాలిచ్చే దేశాలపై 50శాతం టారిఫ్‌లు: ట్రంప్

50% సుంకాలు: ఇరాన్‌కు ఆయుధాలు విక్రయిస్తూనే, అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు.



**మినహాయింపులు లేవు: ఈ విషయంలో ఏ దేశానికీ మినహాయింపు ఉండదని తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పష్టం చేశారు.**

ఇరాన్‌తో కాల్పుల విరమణ అనంతరం ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. టెహ్రాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాలపై 50శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించారు. ఇరాన్‌కు ఆయుధాలిస్తూ తమ దేశానికి ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశాలకు ఈ టారిఫ్‌లు వర్తిస్తాయన్నారు. ఇందులో ఎలాంటి మినహాయింపులు లేవంటూ ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. ఇరాన్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను ట్రంప్ ప్రయోజనకరమైన పాలనాపరమైన మార్పుగా అభివర్ణించారు. భవిష్యత్తులో ఆ దేశంతో కలిసి పనిచేస్తామన్నారు. భూగర్భ అణు కేంద్రాలపై బి-2 బాంబర్లతో చేసిన దాడుల వల్ల ఏర్పడిన అణు వ్యర్థాలను టెహ్రాన్ సహాయంతో పూర్తిగా వెలికితీసి తొలగిస్తామన్నారు.

2లో..

## అబద్ధాలతో అధికార పార్టీ.. నిద్రమత్తులో బిఆర్ఎస్ పార్టీ: కవిత



2లో ▸

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....



ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...
అవసరమైన సహకారం మేం అందిస్తాం...
సిఎస్ఆర్ నిధులపై పెనీల ప్రతినిధులతో .రేవంత్ రెడ్డి

2లో ▸

సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు.



## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం..

# డీపీఆర్ సిద్ధం

- కామన్ సెంట్రల్ సెక్రటేరియట్: కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం రూ. 1,299.08 కోట్లు కేటాయించారు.
- నివాస సముదాయాలు: కేంద్ర ఉద్యోగుల వసతి కోసం బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి రూ. 1,234.91 కోట్లు వెచ్చించనున్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రాజెక్టును మంజూరు చేసింది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. రూ.2,534 కోట్లతో చేపట్టనున్న నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర కేబినెట్ ఆమోదానికి సీపీడబ్ల్యూడీ పంపింది. పేజి 2లో ▶

## 10 నిమిషాల్లో.. 100 ఎయిర్ స్ట్రయిక్స్..



లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీతావహ దాడులకు పాల్పడింది. 10నిమిషాల వ్యవధిలో లెబనాన్ లోని పలు ప్రదేశాలపై 100 ఎయిర్ స్ట్రయిక్స్ చేసింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల హాహాకారాలతో అక్కడి పరిస్థితులు దారుణంగా మారాయి. పేజి 2లో ▶

## విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్

- సంయమనం: రాజకీయాల్లో ఆరోపణలు, విమర్శలు సహజమని, అయితే వాటిపై స్పందించేటప్పుడు దిగజారి ప్రవర్తించకూడదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- దాడి ఘటనపై స్పందన: ఒక మీడియా సంస్థపై దాడి చేయడం సరికాదని, ఎదుటివారు ఎంత రెచ్చగొట్టినా మనం వారి స్థాయికి వెళ్లకూడదని జనసేన శ్రేణులకు సూచించారు.

అమరావతి: రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు ఉంటాయని.. వాటిపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఓ మీడియా ఛానల్‌పై దాడి ఘటనపై ఆయన స్పందించారు.



2లో ▸

# మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు
హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా
మండిపడ్డ మంత్రి పొంగులేటి




2లో..

## కుమార్తెతో కలిసి సాగర్ కాల్వలోకి దూకి తల్లి ఆత్మహత్య



2లో..

పల్నాడు జిల్లా మాచర్ల మండలం తాళ్లపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది.

## ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం:

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

దిల్లీ: దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు సంబంధించి వస్తోన్న అన్ని డిమాండ్లను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు. అనంతరం కిషన్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.



2లో..

# మేల్కొన్న స్వప్నమే అమరావతి!

'ఒక రాష్ట్రానికి ఏ ప్రాంతం రాజధానిగా ఉండాలో నిర్ణయించే అధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది' అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 2020 ఫిబ్రవరి 5న లోక్‌సభలో తెలుగుదేశం సభ్యుడు ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'రాజధాని నిర్ణయంలో మా పాత్ర ఏమీ లేదు' అని కేంద్ర హోంశాఖ అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోనూ వివరించింది. సరిగ్గా ఆరేళ్ల తర్వాత చరిత్ర తనను తాను పునర్లిఖించుకున్నది. ఏ మంత్రి అయితే రాజధాని విషయంలో తమకు సంబంధం లేదని పార్లమెంటులో చెప్పారో, అదే మంత్రి (నిత్యానందరాయ్) ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఉంటుందని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లును గత గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.
రాజధాని విషయంలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని ఒకప్పుడు అంటీముట్టనట్లుగా వ్యవహరించిన కేంద్రం, ఇప్పుడు అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు అంగీకరించిందో అందరికీ తెలుసు. పన్నెండేళ్లుగా ఒక రాష్ట్రానికి రాజధాని అంటూ లేని దుస్థితి ఎందుకు ఏర్పడిందో కూడా అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తూ 12 ఏళ్ల క్రితం పార్లమెంటు నిర్ణయం తీసుకున్నప్పుడు లోక్‌సభ, రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొన్న దృశ్యాలు ఇంకా ప్రజల మనఃఫలకం నుంచి చెరిగిపోలేదు. నాటి వాతావరణానికి పూర్తి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలికాయి. ఒక్క వైసీపీ సభ్యులే ఉభయసభల నుంచి వాకౌట్ చేశారు. ఎందుకంటే తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అవలంబించిన వైఖరి వల్లే పార్లమెంటులో అమరావతి విషయమై బిల్లు ప్రవేశపెట్టాల్సిన అగత్యం ఏర్పడిందని వారికి తెలియనిది కాదు.

2024లో జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలోకి దిగినప్పుడు చాలామంది ఆశ్చర్యపోయారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అవసరం ఉన్నదా అని పలువురు ప్రశ్నించారు. అయితే ఈ పొత్తు వల్ల ప్రయోజనం ఏమిటో అమరావతి బిల్లు ఆమోదం పొందిన రోజున వారికి అర్థమయ్యే ఉంటుంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత, వైసీపీ పాలనలో ఆగిపోయిన అమరావతి పనులను పునరుద్ధరించేందుకు పూనుకున్నారు. కేంద్రం సహకారంతో ఏడీబీ, ప్రపంచ బ్యాంకు రుణం సాధించారు. ఇంకా అనేక బ్యాంకులు మౌలిక సదుపాయాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. అయితే భవిష్యత్తులో అమరావతి రాజధానిగా కొనసాగుతుందన్న నమ్మకం ఏమిటి? అని కొందరు పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు సందేహాలు వ్యక్తం చేశారు. ఆ సందేహాలను తొలగించేందుకే కేంద్రం సహాయ సహకారాలను చంద్రబాబు అర్థించారు. తెలుగుదేశం పార్టీ కీలక మిత్రపక్షంగా ఉన్న కారణంగా బీజేపీ అగ్రనేతలు ఈసారి ఆయనకు పూర్తి అండగా నిలిచారు.
అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిందిగా చంద్రబాబు గత ఏడాది ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్వయంగా అభ్యర్థించిన తర్వాత కేంద్రం అనేక ప్రశ్నలు సంధించింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయవిభాగంతో సహా అనేక మంత్రిత్వ శాఖలకు ఒక నోట్ పంపి, వాటి అభిప్రాయాన్ని స్వీకరించింది. చివరకు అటార్నీ జనరల్‌నూ సంప్రదించింది. కొత్త రాజధానిలో ప్రజలు సుఖవంతంగా జీవించేందుకు నిర్ణయించిన ప్రాతిపదిక ఏమిటి, వ్యాపారం సులభతరం అయ్యేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి, అనుసరిస్తున్న అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలు, పద్ధతులు ఏమిటి, శాంతి భద్రతల పరిస్థితి ఏమిటి... మొదలైన అంశాలపై ఆరా తీసింది. ఎన్నో తర్జనభర్జనలు, చర్చల తర్వాతే అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు మరో వారంరోజుల్లో ముగుస్తాయనగా ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేసి పంపిస్తే వెంటనే నిర్ణయం తీసుకుంటామని ప్రధానమంత్రి కార్యాలయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమాచారం పంపింది. రాష్ట్రంలో బీజేపీ తరఫున మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్ ద్వారా ఈ సమాచారం పంపడం గమనార్హం.
మోదీ తలుచుకుంటే కానిదేముంది? అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రాత్రికి రాత్రి నిర్ణయించి బడ్జెట్ సమావేశాల చివరి రెండు రోజుల్లో దానికి చట్ట రూపం కల్పించారు. చంద్రబాబు లాంటి దార్శనిక నేత ఇస్తున్న కీలక మద్దతు మూలంగానే ఇవాళ పార్లమెంటులో అసాధారణ రీతిలో అమరావతికి చట్టబద్ధత లభిస్తోందని జేడీ(యూ) నేత సంజయ్‌కుమార్ ఝాతో పాటు అనేక పార్టీల నాయకులూ ప్రకటించారు. ఏమైనా ఒక రాష్ట్ర రాజధానికి, అసాధారణ రీతిలో పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం తర్వాత భారత ప్రభుత్వ గెజిట్‌లో స్థానం లభించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యసాధకత్వానికి నిదర్శనం. ఇక రాజధానిగా అమరావతి ఉండాలా లేదా అన్న అంశంపై చర్చ లేవనెత్తడం, దాన్ని రాజకీయం చేయాలని చూడడం పూర్తిగా అనవసరం. నిజానికి గతంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత కేసీఆర్ కొనసాగించినట్లుగా జగన్ ప్రభుత్వం కూడా కొనసాగించి ఉంటే ఇప్పుడు ఈ చర్చ ఉండేదే కాదు. రాజధాని ఎలా ఉంటుంది, వేలాది ఎకరాల్లో ఎలా నిర్మిస్తారు, ఈ నిర్మాణం ఎంతకాలంలో పూర్తవుతుంది... అన్న ప్రశ్నలపై సందేహాలు ఉండడం సహజం. ఎన్నో యుద్ధాల్లో గాయపడి తేరుకుని మళ్లీ పోరాడి గెలిచిన వ్యక్తి చంద్రబాబు. ఆయనలో ఆత్మవిశ్వాసం, అనుభవం మెండుగా ఉన్నది. తనకు దీర్ఘకాలిక దృష్టి కూడా ఉన్నదని ఆయన చాలాసార్లు రుజువు చేశారు. కనుక హ్రస్వ దృష్టితోనో, ప్రతి అడుగునూ తప్పు పట్టే ఆలోచనతోనో చంద్రబాబు నిర్ణయాలను అంచనా వేయలేం. దురదృష్టవశాత్తు మన దేశంలో ప్రతిపక్షాలు మాత్రమే కాదు, విమర్శకులు కూడా నిర్మాణాత్మక వైఖరి వీడి చాలా కాలమైంది.
1995--2004 సంవత్సరాల మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూసిన వారికి ఆయన సమర్థత పట్ల అనుమానాలు రావు. అప్పటి వరకూ ముఖ్యమంత్రులు ఉపయోగించిన భాష వేరు, ఆయన ఉపయోగించిన భాష వేరు. దేశ రాజధాని ఢిల్లీలో ఒకే రోజు మంత్రులు, వ్యాపారవేత్తలు, విదేశీ ప్రతినిధులు, ప్రపంచ బ్యాంకు అధికారులను కలుస్తూ సుడిగాలిలా ఆయన చేసిన పర్యటనలు, పవర్ పాయింట్ ప్రజంటేషన్లను ఒక విలేఖరిగా ప్రత్యక్షంగా తిలకించాను. రాళ్లు రప్పల మధ్య హైటెక్ సిటీ భవనం ప్రారంభోత్సవానికి తీసుకువెళ్లినప్పుడు, బిల్‌గేట్స్‌ను పరిచయం చేసినప్పుడు, మొబైల్స్ లేని కాలంలో ఆప్టికల్ ఫైబర్, బ్రాడ్ బ్యాండ్ గురించి ఆయన మాట్లాడినప్పుడు, డేటాను ఆయుధంగా ఉపయోగించినప్పుడు అంతా అయోమయంగా ఉండేది. చూస్తూ చూస్తూ ఉండగానే హైదరాబాద్‌లో ఒక ప్రాంతం సైబరాబాద్‌గా, ఐటీ సంస్థలు, ఐఎస్‌బీ వంటి సంస్థలతో అధునాతన భారత స్వరూపంగా మారింది. పారిశ్రామికవేత్తల కోసం రాత్రికి రాత్రి జీవోలు, 15 రోజులలోనే అనుమతులు జారీ చేసిన కాలమది. ఇటీవల నేను ఐర్లాండ్‌కు వెళ్ళినప్పుడు డబ్లిన్ డాక్ యార్డ్‌ను ఆ కాలంలోనే చంద్రబాబు సందర్శించి అక్కడి పీపీపీ నమూనాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఉపయోగించారని గుర్తుకు వచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ప్రపంచ బ్యాంకు ఆహ్వానం మేరకు నాటి సంస్కరణలు, నూతన ఆర్థిక విధానాల పరిభాషను నేర్చుకునేందుకు దాదాపు నెల రోజుల పాటు ఆర్థిక జర్నలిస్టుగా శిక్షణ పొందిన తర్వాత కానీ ఆ పదజాలం గురించి అవగాహన ఏర్పడలేదు. ప్రపంచ బ్యాంకుతో ఆంధ్రప్రదేశ్‌కు ప్రగాఢ అనుబంధం ఉన్న కాలమది. అప్పట్లో నేను పనిచేసిన పత్రిక మూతపడడంతో ఒక తెలుగు వెబ్‌సైట్‌ను చూసేవాడిని. ఒక రోజున హైదరాబాద్‌లో గ్రాండ్ కాకతీయ హోటల్‌లో ఆ సంస్థ తరఫున ఈ--సేవల గురించి ప్రజెంటేషన్ ఇస్తుండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేనున్న స్టాల్‌కు వచ్చి, నన్ను చూసి ఆశ్చర్యపోయారు.
'ఇక్కడేం చేస్తున్నావు?' అని అడిగారు. 'పేపర్ ఉద్యోగం లేదు కదా' అని చెప్పాను. మారుతున్న పరిస్థితుల్లో అవకాశాలు కూడా పెరుగుతాయనడంలో సందేహం లేదు. మార్పు ఎప్పటికైనా మంచిదే. 'స్వర్గం అనేది లేదని ఊహించుకో... ప్రయత్నిస్తే అది సులభం. మన కింద నరకం లేదు, పైన ఆకాశం మాత్రమే ఉన్నది' అంటూ గానం చేసిన బ్రిటిష్ గాయకుడు జాన్ లెన్నన్ అన్నట్లు ప్రయత్నిస్తే సాధించలేనిది లేదు. అయితే 1995-- 2004 నాటి పరిస్థితులకూ, ఇప్పటి పరిస్థితులకూ తేడా లేదా? అని కొందరు ప్రశ్నించవచ్చు.

## ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి
ఫీజబులిటీ ఉన్న చోట ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. "మామునూరు ఎయిర్‌పోర్టుకు మరో 3 నెలల్లో శంకుస్థాపన చేయాలని భావిస్తున్నాం. ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నాం. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు అంశంపై ఇవాళ కూడా కీలక చర్చ జరిగింది. ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తోంది. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు 300 ఎకరాల భూమి కూడా ఉంది. సివిల్ ఏవియేషన్‌తో కలిసి జాయింట్ వెంచర్‌కు సిద్ధంగా ఉన్నామని రక్షణ శాఖ చెప్పింది. సైన్యానికి శిక్షణతోపాటు సివిల్ ఏవియేషన్ అవసరాల కోసం వాడాలని రక్షణ శాఖ మంత్రి చెప్పారు. ఈ నెల 17న క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని అధికారులు నిర్ణయించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం 450 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుంది. భూసేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆదిలాబాద్ జిల్లా నేతలు చెప్తున్నారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కావాల్సిన అన్ని అనుకూలతలు ఆదిలాబాద్‌కు ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పంపించింది" అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

## 10 నిమిషాల్లో.. 100 ఎయిర్ స్ట్రయిక్స్..

మొదటిపేజీ తరువాయి
1982 తర్వాత లెబనాన్‌పై ఇదే అతిపెద్ద దాడి అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో లెబనాన్‌లో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ మృతి చెందారు. బీరుట్ సహా పలు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.
తమ దేశంపై దాడులు చేయడానికి హెజ్‌బొల్లా ఉపయోగించే కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలు, ఉగ్ర స్థావరాలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ చేసుకున్న కాల్పుల విరమణ (ఖూూ-×త్ఖిఅ ఎమ్ఖుంవటఅతీవ) ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక సీజ్‌ఫైర్ ఒప్పందంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్, నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## అబద్ధాలతో అధికార పార్టీ.. నిద్రమత్తులో బిఆర్ఎస్ పార్టీ: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ చరిత్రను మార్చే, భవిష్యత్తును తీర్చిదిద్దే పార్టీ ఈ నెల 25వ తేదీన వస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆవిర్భావం రోజు అద్భుతమైన ఎజెండా ప్రకటిస్తామని చెప్పారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయంతో తెలంగాణ భవిష్యత్తును మారుస్తామని.. దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు తెలంగాణ జాగృతిలో చేరారు. కవిత వారికి కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాగృతి తరఫున ప్రశ్నిస్తాం... పోరాడతాం.. పరిష్కరిస్తామని తెలిపారు. వెలుగుమట్ల తరహాలో ప్రజల్లోనే ఉండి సమస్యలపై పోరాడతామని అన్నారు.
"బీఆర్ఎస్ పార్టీ అచేతన స్థితిలో ఉంది.. నిద్రపోతోంది. గద్వాలలో చేనేత, పత్తి రైతులకు అన్యాయం జరుగుతుంటే కూడా ప్రశ్నించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో ప్రజలను వంచిస్తోంది. రాష్ట్ర పాలన మొత్తం దిల్లీ నుంచే జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారింది. ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తే జోగులాంబ జిల్లాలో తెలంగాణ జాగృతికి మొదటి విజయం దక్కింది. ఎమ్మెల్యే సీట్లలో మొదట గద్వాలలోనే విజయం సాధిస్తామని విశ్వాసం ఉంది. చూస్తుంటే గద్వాల గడీ మీద ఉద్యమకారుల జెండా ఎగురుతుందని అనిపిస్తోంది" అని కవిత అన్నారు.

## ఇరాన్‌కు ఆయుధాలిచ్చే దేశాలపై 50శాతం టారిఫ్‌లు: ట్రంప్

మొదటిపేజీ తరువాయి
దాడులు జరిగిన నాటి నుంచి ఆ ప్రాంతంలో దేనినీ కదిలించలేదని.. అమెరికా 'స్పేస్ ఫోర్స్' ఉపగ్రహాల ద్వారా నిరంతరం ఆ ప్రాంతంపై నిఘా ఉంచామని తెలిపారు. ఇరాన్‌లో ఇకపై ఎలాంటి యురేనియం శుద్ధి కార్యక్రమాలు జరగబోవని తేల్చిచెప్పారు. సుంకాలు, ఆంక్షల నుంచి ఉపశమనం కల్పించే అంశంపై ప్రస్తుతం ఆ దేశంతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలోని అనేక అంశాలపై ఇప్పటికే ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందన్నారు

## అమెరికా- ఇరాన్ సీజ్‌ఫైర్ ..

మొదటిపేజీ తరువాయి
అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ పై భారత్ స్పందించింది. ఈ సీజ్‌ఫైర్‌ను ఇరుదేశాలు అంగీకరించడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయంతో పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నట్లు విదేశాంగ శాఖ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. 'అమెరికా- ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించడాన్ని మేం స్వాగతిస్తున్నాం. ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారితీస్తుందని ఆశిస్తున్నాం. ఉద్రిక్తతలను తగ్గించడం, నిరంతరం సంప్రదింపులు జరపడం, దౌత్యం ద్వారానే ఈ సంఘర్షణకు ముగింపు లభిస్తుందని మేము ఇంతకుముందే స్పష్టంచేశాం. ఈ యుద్ధం వల్ల ఇప్పటికే ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రపంచ ఇంధన సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగింది. తాజా ఒప్పందం నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రవాణాకు ఏ ఆటంకం ఉండదని ఆశిస్తున్నాం' అని విదేశాంగ శాఖ పేర్కొంది. దాదాపు 40 రోజులుగా అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర పోరు కొనసాగింది. దీనికి అడ్డుకట్ట వేస్తూ.. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. హర్మూజ్‌ను తిరిగి తెరిచేందుకు, ఈ కాల్పుల విరమణకు ఇరాన్ కూడా అంగీకారం తెలిపింది.

## విమర్శలపై స్పందించడంలో ప్రజస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్

మొదటిపేజీ తరువాయి
గతంలో జగన్ సీఎం హోదాలో పాఠశాల విద్యార్థుల సమక్షంలోనే హద్దులు దాటి, దిగజారుడు మాటలు మాట్లాడారని పవన్ గుర్తు చేశారు. భార్యను కారుతో పోల్చి మాట్లాడిన జగన్ తీరును ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిపై వైకాపా ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడితే జగన్ నవ్వుతూ ప్రోత్సహించారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్ కార్యాలయాలపై, ఆయన సంస్థలపైగానీ జనసేన అభిమానులెవరూ దాడి చేయలేదన్నారు. ఎదుటివారు దిగజారి మాట్లాడినా, మనం వారి స్థాయికి దిగజారవద్దని.. ప్రజాస్వామ్య రీతిలోనే స్పందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా నేతలు ఈ రోజుకీ దిగజారి, అభ్యంతరకర భాషలోనే మాట్లాడుతున్నారని విమర్శించారు.

## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం.. డీపీఆర్ సిద్ధం

మొదటిపేజీ తరువాయి
కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కోసం రూ.1,299.08 కోట్లతో ప్రాజెక్టు డీపీఆర్ తయారైంది. కేంద్ర ఉద్యోగుల నివాస సముదాయాలకు రూ. 1,234.91 కోట్లతో ప్రాజెక్టును ప్రభుత్వం రూపకల్పన చేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కొలువుదీరనున్నాయి. అమరావతి కేంద్రంగా పనిచేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం బహుళ అంతస్తుల భవనాల నిర్మించాలని నిర్ణయించింది.
కేంద్ర గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే ఆమోదం తెలిపారు. సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి సీఆర్‌డీఏ 22.53 ఎకరాలను కేటాయించింది. అందులో 5.53 ఎకరాల్లో సెక్రటేరియట్, 17 ఎకరాల్లో నివాస సముదాయం నిర్మాణం జరగనుంది. ప్రాజెక్టుపై ఎప్పటికప్పుడు అధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సంప్రదింపులు చేశారు. మరోవైపు పదెకరాల్లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తామని హుడ్‌కో వెల్లడించింది.

## కుమార్తెతో కలిసి సాగర్ కాల్వలోకి దూకి తల్లి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి
మాచర్ల: పల్నాడు జిల్లా మాచర్ల మండలం తాళ్లపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుమార్తెతో కలిసి నాగార్జున సాగర్ కుడి కాలువలోకి దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. సమీపంలో ఉన్న వ్యవసాయ కూలీలు వెంటనే గమనించి అక్కడికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారమందించారు. విజయపురి సౌత్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వారిని రక్షించే ప్రయత్నం చేసినా.. ఫలితం లేకుండా పోయింది. మృతదేహాలను వెలికి తీసి మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిద్దరూ స్థానికులు కాదని.. ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

మొదటిపేజీ తరువాయి
సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## 2027 జూలై నెలలో రానున్న గోదావరి పుష్కరాలు. దేవతామూర్తుల విగ్రహాలతోభక్తులను పరవశింపజేసే విధంగా స్నాన ఘట్టాలు రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు.

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





గోదావరి కుంభమేళాగా ప్రస్తుతించే12 ఏళ్లకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలు 2027 జూలై నెలలో వస్తున్నాయి.
గతంలో 2015 లో జరిగిన గోదావరి పుష్కరాలకు దక్షిణ అయోధ్యగా, పితృ ముక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్నదివ్య క్షేత్రం భద్రాచలం లో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదిలో 70 లక్షలమంది కిపైగా భక్తులు పుణ్యగోదావరి నదిలోపుష్కర స్నానా లు ఆచరించారు.
2027 జూలై నెలలో రానున్న గోదావరి పుష్కరాలలో భద్రాద్రిలో దక్షిణ వాహినిగా ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదిలో ఒక కోటిమందికి పైగా భక్తులు భద్రాద్రిలో పుష్కర స్నానాలు ఆచరించి పుష్కరవిధులు నిర్వర్తించు కొనే అవకాశం ఉన్నది.
జగద్గురు ఆది శంకరాచార్యస్వామి వారు తన భరత ఖండ పాదయాత్రలో దివ్య భద్రాద్రి కి వచ్చి పుణ్య గోదావరి నదిలో స్నానం ఆచరించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించి పూజించారు.
అరణ్యవాస సమయంలో ఆదర్శ దంపతు లైన సీతారాములు దంపతీస్నానం ఆచరించగా, పోకల దమ్మక్క, భక్త రామదాసు, తూము నరసింహదాసు, నిత్య అన్నదాతపమిడి గంటం. వెంకటరమణ హరిదాసు మొదలగు ఎందరో మహనీయులు దివ్య క్షేత్రం భద్రాచలం పుణ్య గోదావరి నదిలో పుణ్య స్నానములు ఆచరించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారికృపకు పాత్రులయ్యారు. రానున్న గోదావరి పుష్కరాలలో దివ్య క్షేత్రం భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కొరకు తెలంగాణ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తున్నది. పుష్కర నిధులు కూడా విడుదల చేసినట్లు తెలియ వస్తోంది.
గోదావరి పుష్కరాల సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాచలంలో స్నాన ఘట్టాల అభివృద్ధితోపాటు సీతారాములు, శివపార్వతులు, గోదావరి మాత, గోమాత, గంగా మాత, ఆంజనేయ స్వామి, జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి మొదలగు దేవత విగ్రహాలు గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.
యాత్రికుల సౌకర్యార్థం ఇప్పుడున్న స్నాన ఘట్టాలకు అదనంగా నూతన స్నాన ఘట్టాలు, అధిక సంఖ్యలో లెట్రిన్స్,; బాత్రూమ్స్, స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులు, వైద్య సౌకర్యాలు, పారిశుద్ధ్య పనులు, వాటర్ ట్యాప్స్, భక్తుల సామాన్లను భద్రపరచు ప్రదేశములు, మొదలగు నవి గోదావరి పుష్కరాలలో భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేయాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలకు పిలుపు

**డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 08(జనసముద్రం)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో బుధవారం దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా దళితులు ఇంకా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశం, రాష్ట్ర బడ్జెట్లలో దళితులకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికీ, ఇప్పటికీ ఆ మేరకు నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. కేటాయించిన నిధులను కూడా ఇతర శాఖలకు మళ్లించడం జరుగుతోందని మండిపడ్డారు.ఇల్లు లేని ఎస్సీ దళిత కుటుంబాలు దేశంలో, రాష్ట్రంలో సుమారు 80 శాతం వరకు ఉన్నాయని పేర్కొంటూ, ఇందిరమ్మ ఇళ్లలో కనీసం 50 శాతం వాటాను దళితులకు పారదర్శకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ పట్టణంలోని అబ్బుస్ ఫంక్షన్ హాల్, పోచమ్మ మైదానంలో నిర్వహించనున్న డి హెచ్ పి ఎస్ రెండవ రాష్ట్ర మహాసభలకు హనుమకొండ జిల్లా ప్రతి గ్రామం, మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మరి శ్రీనివాస్, శనిగరపు రాజకుమార్, సిపిఐ మండల సీనియర్ నాయకులు తండ ముండయ్య, ప్రకాష్, రాజు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఏర్పాట్లు

**--అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 8: (కోహెడ ప్రసాదరావు)**



రబీ (యాసంగి) సీజన్ 2025-26 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధికారులను ఆదేశించారు.
బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ రబీ సీజన్ 2025-26 వరి కొనుగోలు ఏర్పాట్లపై ఆర్డీవోలు, సివిల్ సప్లై, మెప్మా, డిఆర్డీఏ, తహసీల్దార్లు, డిసిఓ, డిఏఓ, డీఎం మార్కెటింగ్ తదితర అధికారులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు.
జిల్లాలో ఈ రబీ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఏపిఎం, మహిళ సమాఖ్య ఓపిఓలు, మార్కెటింగ్, అగ్రికల్చర్ అధికారులతో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.
జిల్లాలోని 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తాలు తీసే యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్, వేయింగ్ మిషన్లు, కార్మికులు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.
ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు. మార్కెట్ గోదాముల్లో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలు కల్పించాలని, అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగించుకోవాలని డీఎం మార్కెటింగ్‌ను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై, డీఎం సివిల్ సప్లై, సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో డి సివిల్ సప్లై తనూజ, డీఎం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కె హైమావతి వెల్లడి**

**జనసముద్రం కోహెడ ఏప్రిల్ 8 :(కోహెడ ప్రసాదరావు)**




జిల్లాలోని అన్ని ప్రభుత్వ మాతా-శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం పొందాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి సూచించారు.బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన "సేఫ్ మదర్ డే" కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 11 వరకు హెల్త్ వీక్‌గా నిర్వహిస్తూ రోజువారీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భధారణ ప్రారంభం నుంచి శిశువు జననం వరకు తల్లి-శిశువుల ఆరోగ్యాన్ని కాపాడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గర్భిణులు వైద్యుల సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవడం, మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. గర్భధారణ నిర్ధారణ అయిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు ఉన్నాయని, 7వ, 8వ, 9వ నెలల్లో తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని, ప్రసవం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించుకోవాలని సూచించారు.
గర్భిణుల ఆరోగ్యానికి భర్తలు మరియు కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ధనరాజ్, సైకియాట్రి విభాగం హెచ్‌వోడి డా. శాంతి, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బాబ్జి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. మహేందర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైకియాట్రిస్ట్, డి అడిక్షన్ సెంటర్ లో కుటుంబ సమస్యలతో సతమతమవుతూ డిప్రెషన్ కి గురవుతున్న రోగి తో మాట్లాడారు. జీవితం చాలా గొప్పదని, కష్టసుఖాలు ఎదుర్కొని జీవితంలో నిలదొక్కోవాలని, మానసికంగా దృఢంగా ఉండాలని సమస్యలకు తలగ్గొద్దని, చదువుతో పాటు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, మానసిక వైద్య నిపుణులు తెలిపిన ప్రతిదీ పాటిస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు.

## మండలంలో పలు సమస్యలపై యం ఎల్ ఏ ని కలిసి వినతి పత్రాలు ఇచ్చిన మండల నాయకులు.

**సానుకూలంగా స్పందించిన యం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు .**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





అశ్వాపురం మండల పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని కోరుతూ బుధవారం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో అశ్వాపురం మండల నాయకులు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కలసి వినతిపత్రాలు సమర్పించారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్లు అధికసంఖ్యలో కేటాయించాలని కోరారు. సమస్యలపై స్పందించిన యం ఎల్ ఏ పాయం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు సర్పంచ్ లు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉప సర్పంచ్ హర్షా నాయక్, బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకట రెడ్డి, కందుల లక్ష్మణ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కన్నెబోయిన నాగరాజు, ఎా.ఖ. షర్ఫుద్దీన్, తెల్లం వీరభద్రం , రావులపల్లి వెంకటనర్సయ్య, మారం మల్లికార్జునరావు, కణితి పద్మ, రావులపల్లి నరసింహారావు, మోత్కురి సుబాకర్, గుడ్ల వెంకన్న, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని సన్మానిచిన ఈదులపల్లి శ్రీనివాస్

**వెల్దండ,ఏప్రిల్,09 (జనసముద్రం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ జిల్లా,మం డల కమిటీలను ఎన్నుకున్నారు.జిల్లా ఉపాధ్య క్షులుగా యెన్నం భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా హరి కిషన్ నాయక్ లను నియమించారు. బుధ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ లను శాలు వాతో కాంగ్రెస్ పార్టీ యు వ నాయకుడు ఈదుల పల్లి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పం చ్ రామచంద్రారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకట య్య పుల్లయ్య,ఎండి రషీ ద్,గజినీ శ్రీను లక్ష్మణ్ నాయక్ గోపాల్ రవీందర్ కిషన్ లు తదితరులు పాల్గొన్నారు.

## పేద వ్యాపారులపై అన్యాయం -- సిపిఎం ఆగ్రహం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 08**



మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసు రావు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూలీ పనులు చేసుకునే చిన్న చిన్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవడం తీవ్రంగా ఖండించబడుతోంది. దమ్ము, ధైర్యం ఉంటే ప్రభుత్వ భూములను కబ్జా చేసుకున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని, కానీ పేద ప్రజలపై మాత్రమే ఒత్తిడి చేయడం అన్యాయమని సిపిఎం నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ స్వెటర్ తొలగించడం కూడా జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ముందు సుమారు 200 ఫీట్ల పరిధిలో ఏర్పాటు చేసిన షట్టర్లు కూడా తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ధనవంతులకు ఒక విధానం, పేద ప్రజలకు మరొక విధానం అనుసరిస్తోందని సిపిఎం నాయకులు విమర్శించారు.టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసు మరియు డిప్యూటీ కమిషనర్ ప్రజా పాలన పేరిట చిన్న చిన్న వ్యాపారస్తుల జీవనోపాధిని దెబ్బతీయడం బాధాకరమని వారు తెలిపారు.పేద ప్రజల జీవనాధారాన్ని కాపాడాలని, వెంటనే ఈ చర్యలను నిలిపివేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే అవార్డును అందుకున్న సూపర్డెంట్ డాక్టర్ గౌరీ ప్రసాద్ ను సన్మానించి అభినందనలు & శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ .





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు ప్రభుత్వ ఏరియా 100 పడకల దావకానలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ కు విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఉత్తమ సేవల అవార్డు ను అందజేయడమైనది.
ఈ సందర్భంగా డాక్టర్ గౌరీ ప్రసాద్ ని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు, శు భాకాంక్షలు తెలిపిన సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి ఏజెన్సీలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ గౌరీ ప్రసాద్ ఎంతోమంది యువ డాక్టర్లకు ఆదర్శమని అన్నారు. వారి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారు భవిష్యత్తులో మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించడం అయినదని అన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న కోనేరుపల్లె సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి మండలంలోని కోనేరుపల్లె గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. భారత గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడానికి, దేశంలోని 1.5 లక్షలకు పైగా ఉన్న గ్రామ సర్పంచులను అనుసంధానిస్తూ ఒకే వేదికపైకి తెచ్చే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా మార్చి నెలలో భారత ప్రభుత్వం ఇచ్చిన "క్రీడా మిత్ర పంచాయతీ " ప్రణాళికలో భాగంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారి సహకారంతో గ్రామంలోని యువతని క్రీడలవైపు మళ్ళించే విధంగా కృషిచేసి వారితో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి రూపొందించిన వీడియోకు గాను కోనేరుపల్లె సర్పంచ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచి 35 వేల రూపాయల బహుమతి గెలుచుకున్నారు

## మొక్కజొన్న కొనుగోలు కు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన

**మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8 :**



మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో విలేకరుల సమావేశంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ాజ,ాు, మైనారిటీ,వికలాంగుల శాఖ మంత్రివర్యులుఅడ్లూరి లక్ష్మణ్ కుమార్,టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు..
కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం,ూవీజ డైరెక్టర్లు మనల లింగారెడ్డి,సంగు గంగాధర్,పుల్లూరి నవీన్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా నాయకులు,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 8, 2026:

ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, విద్యార్థుల గదులు, వంటశాల, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టిందని, విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం





పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు సంరక్షణకు కృషి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 8, 2026:

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చుని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ





ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణం లో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 8, 2026:

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ. సి. పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు సమన్వయంతో





నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని, రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల డిసిపి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ గత సంవత్సరము మంచిర్యాల జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారులు, ఏ డి ఏ లు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు -- కేంద్ర పథకాలపై సమీక్ష సమావేశం.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో దిశ కమిటీ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అధికారులు పరస్పర




సమన్వయంతో పనిచేసి పథకాల లబ్ధిని ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు సమయం కేటాయించాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 8, 2026:

వైద్య వృత్తి సవాళ్లతో కూడుకుందని, ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి వైద్య విద్యార్థుల కొరకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వైద్య వృత్తిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతినిత్యం క్రీడలకు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం 3 బస్సులను ఏర్పాటు చేసిందని, వైద్య విద్యార్థుల క్షేత్ర పర్యటనలు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల సందర్శన, ఇంటర్న్ షిప్ కొరకు ఈ బస్సులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 సం.ల నుంచి 15 సం.ల వరకు ఉపయోగంలో ఉంటాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ప్రత్యేక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైద్య విద్యార్థులు క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం ద్వారా తమ ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చుని తెలిపారు. విద్యార్థుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం క్రీడా సామాగ్రిని కేటాయించిందని, విద్యార్థులు వైద్య విద్యతో పాటు క్రీడలు, ఇతర సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, విద్యపై మరింత ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు -- పలువురికి జరిమానాలు





ఎల్కతుర్తి, ఏప్రిల్ 08(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కట్టడి చేయడం లక్ష్యంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను ఆపి డ్రైవర్లను బ్రెత్ అనలైజర్ ద్వారా పరీక్షించారు. ఈ తనిఖీలు ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఉబేదుల్లా ఆధ్వర్యంలో జరిగాయి. తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురు వాహనదారులను గుర్తించిన పోలీసులు, వారిపై కేసులు నమోదు చేసి, సంబంధిత చలానాల ద్వారా జరిమానాలు విధించారు. పోలీసులు ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయం కలగవచ్చని అవగాహన కల్పించారు. రాత్రి వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చిలింగం, కానిస్టేబుల్స్ అఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి.






**కొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఒక రౌండ్ టోపీ,కళ్ళజోడు,ఒక వాటర్ బాటిల్,30 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,60 మాస్క్ లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# గుల్మన్ పార్క్ కాలనీ నందు చలివేంద్రాన్ని ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్

జనసముద్రం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రజల దాహం తీర్చేందుకు మరియు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నల్లగండ్ల డివిజన్ నాయకులు మల్లికార్జున్ యాదవ్ (దయాకర్) ఆధ్వర్యంలో గుల్మొహర్ పార్క్ కాలనీ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి వి. జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ తీవ్ర గ్రీష్మ కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది నిజమైన మానవ సేవ అని,దాహంతో అలమటించే వారికి చల్లని నీళ్లు అందించడం కంటే గొప్ప దానం లేదు అని,మనం చేసే చిన్న సహాయం కూడా ఎవరికో పెద్ద ఆశగా మారుతుందని,అందుకే ప్రతి ఒక్కరూ చలివేంద్రం ఏర్పాటు చేసి,సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు..



# నిబంధనలకు విరుద్ధంగా సెన్సెస్ డ్యూటీలు

**జనగణన డ్యూటీల కేటాయింపులో నిబంధనలను పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి రిసోర్స్ పర్సన్స్ పేరుతో పాఠశాల విధులకు దూరమవుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8



మహబూబాబాద్ జిల్లా
జనగణన– 2027 లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల విధుల కేటాయింపులో కొంతమంది మండల విద్యాధికారులు నిబంధనలు పాటించకుండా వారి ఇష్టారీతిన విధులు కేటాయిస్తున్నారని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అన్నారు. టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెన్సెస్ విధుల కేటాయింపులో సీనియార్టీని ప్రాతిపదిక తీసుకోవాలని నిబంధనలకు అనుగుణంగా విధులు కేటాయించాలని కోరుతూ మార్చి 31వ తేదీన జిల్లా కలెక్టర్ గారికి, అదేవిధంగా జిల్లా గణాంక అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. దీంతోపాటు జిల్లాలోని మండల తహసిల్దార్లకు కూడా వినతి పత్రం అందజేశామని తెలిపారు. అయినప్పటికీ జిల్లాలో చాలా మండలాల్లో జనగణన విధుల కేటాయింపులో సీనియారిటీని పాటించలేదని వారికి అనుకూలంగా ఉన్నవారికి సూపర్వైజర్లుగా, ఎన్యుమరేటర్లుగా డ్యూటీలు కేటాయించారని విమర్శించారు. సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించవలసిన సూపర్వైజర్ డ్యూటీలు కొన్ని మండలాల్లో ఎస్ జి టి లకు కేటాయించారని ఇది సరైన విధానం కాదని అన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు ఆయా మండలాల్లో, జిల్లాలో ఏ కార్యక్రమాలు జరిగినా రిసోర్స్ పర్సన్స్ గా వెళుతూ పాఠశాల విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, రిసోర్స్ పర్సన్స్ నియామకంలో వేరే వారిని నియమించకుండా పైరవీలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహబూబాబాద్ మండలంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశ తీర్మానం ప్రకారం స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ వారికి సూపర్వైజర్లుగా, ఎస్జీటీ క్యాడర్ కు సంబంధించిన ఉపాధ్యాయులకు ఎన్యుమరేటర్స్ గా విధులు కేటాయించారు. కానీ కొంతమంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సూపర్వైజర్లుగా మండల విద్యాధికారి దగ్గర పరపతిని ఉపయోగించుకుని డ్యూటీలు వేయించుకున్నారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఈ విషయమై మండల విద్యాధికారిని వివరణ కోరి వారు ఎస్జీటీలు కాబట్టి వారికి ఎన్యుమరేటర్స్ గా డ్యూటీ కేటాయించాలని కోరగా వారికి సూపర్వైజర్స్ గా కాకుండా ఎనిమరేటర్స్ గా విధులు కేటాయించారు. అయినప్పటికీ వారు పై అధికారుల నుండి పైరవీ చేయించుకుని సూపర్వైజర్లుగా డ్యూటీలు వేయించుకున్నారు.లి
మహబూబాబాద్ మండలంలో ఎలాంటి శిక్షణ కార్యక్రమం లేదా ఆర్థికంగా ప్రయోజనం పొందే అవకాశం ఉన్న ఏ కార్యక్రమమైనా మిగతా ఉపాధ్యాయులకు అవకాశం లేకుండా ఐదారుగురు ఉపాధ్యాయులు ఆ డ్యూటీలు వేయించుకుంటున్నారని తెలిపారు. ఆర్పీల పేరుతో ఎక్కువ రోజులు పాఠశాల విధులకు హాజరు కాకపోవడంతో వారు పనిచేసే పాఠశాలల్లో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. పైరవీలతో ఎక్కువ రోజులు పాఠశాలకు దూరమవుతున్న వారి పైన చర్యలు తీసుకొని వారిని పాఠశాల విధుల్లో ఉండేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి కదిరె ప్రభాకర్, నాయకులు గొర్రె శ్రీనివాస్, సజ్జనము వెంకటేశ్వర్లు, కోడెం శ్రీనివాస్, విఎండి రఫీక్, గందసిరి మురళి, దబ్బ నరేష్, బి మోహన్, పొద్దుటూరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు :

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8






మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డి ఎల్ ఎస్ ఏ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఏకశిల విద్యాలయంలో విద్యార్థులకు "ప్రాథమిక హక్కులు మరియు విధులు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వై చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు నేరుగా రాష్ట్ర హైకోర్టు లేదా దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆశ్రయించవచ్చునని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తమకు రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు, సమానత్వపు హక్కు మరియు స్వేచ్ఛా హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హక్కులతో పాటు రాజ్యాంగం పట్ల గౌరవం, దేశ సమగ్రతను కాపాడటం వంటి ప్రాథమిక విధులను నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ మాట్లాడుతూ.. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం ఎలా పొందాలో ఉదాహరణ లతో ఉద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో
? ఏకశిల విద్యాలయ ప్రధానోపాధ్యాయులు డేవిడ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ కు మోటార్ అందజేత,

**ఆరేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఓటమి చెందిన ఆగని ప్రజా సేవ,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 8:



భీమారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలోని రెండో వార్డులో ప్రజలు త్రాగు నీటి కి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతనంగా ప్రజలందరూ కలసి ఏర్పాటు చేసుకున్న బోరుకు, ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆరెపల్లి గ్రామ సర్పంచిగా పోటీచేసి ఓటమి చెందిన జిమ్మిడి శ్రీలత-సుధాకర్, స్థానిక ఎన్నికలలో ప్రజలకు మాట ఇచ్చినందున, గెలుపు ఓటమితో సంబంధం లేకుండా తన వంతుగా 2 హెచ్.పీ మోటర్ గ్రామస్తులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన మూల మధుకర్ రెడ్డి సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8



మహబూబాబాద్ జిల్లా బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని వారి నివాస గృహంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు కాచనపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్షిక రాజు బానోత్ రాంబాబు ఎస్.కె యూసఫ్ బచ్చల వెంకటేష్ తదితరులు శు భాకాంక్షలు తెలిపారు

## పినపాక పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం.



జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 8.

పినపాక గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు స్థానిక సర్పంచ్ అలివేలు ఆధ్వర్యంలో నాయకులు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.30 లక్షల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా, అందులో రూ.17 లక్షలతో పాఠశాల ప్రహరి గోడల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా సంస్థల బలోపేతం లక్ష్యంగా ఈ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాల ప్రహరి గోడల నిర్మాణం ద్వారా విద్యార్థులకు భద్రత కల్పించడమే కాకుండా, పాఠశాల పరిసరాలు మరింత సురక్షితంగా మారనున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువత కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో యువ కాంగ్రెస్ నాయకులు కోడిరెక్కల సాయికుమార్, యాకుబ్ పాషా, కొమ్మినేని మహేష్, ఆత్మకూరి సతీష్, రెబ్బల పురుషోత్తం పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం పోరాటమే లక్ష్యం -- బీచ్చాల శ్రీనివాస్



ఎల్కతుర్తి ఏప్రిల్08 (జనసముద్రం)

దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాల నేపథ్యంలో దళిత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, వారి హక్కుల పరిరక్షణ కోసం దండు గట్టి పోరాడటమే దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ప్రధాన లక్ష్యమని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బీచ్చాల శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర 2వ మహాసభల గోడపత్రికలను ఆయన మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగ చట్టాలను దళితులకు వ్యతిరేకంగా అమలు చేస్తున్నారని, దీని వల్ల పేద వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు.సామాజిక న్యాయం సాధన, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు వంటి కీలక అంశాలపై చర్చించేందుకు డీహెచ్‌పీఎస్ రాష్ట్ర 2వ మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సమాజంలో ఇంకా కొనసాగుతున్న అంటరానితనం వంటి అమానవీయ దురాచారాలకు బలైపోతున్న దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అవగాహన కల్పించేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 17న వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభకు అక్కన్నపేట నుంచి అధిక సంఖ్యలో దళితులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ అక్కన్నపేట మండల నాయకులు చుంచు కుమార్, టేకుల రమేష్, రాజ్ కుమార్, మాడుగుల రణధీర్, మేక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం: ఎంపీడీవో వెంకటేశ్వరరావు.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 8.



ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం పినపాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం అమలుపై ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి అర్హుడైన కార్మికుడికి ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. పనులు సమయానికి పూర్తి కావాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రామ స్థాయిలో పనుల పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వీరభద్రస్వామి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మణుగూరు రాధిక స్కూల్‌పై వచ్చిన వార్తలు అసత్యం: ప్రిన్సిపాల్ నరేష్.



జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 8.

మణుగూరు పట్టణంలో ఉన్న రాధిక స్కూల్‌కు సంబంధించిన వార్తలు పూర్తిగా అసత్యమని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ స్పష్టం చేశారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల అన్ని ప్రభుత్వ అనుమతులతో, నిబంధనలకు అనుగుణంగా నడుస్తోందని,పాఠశాలపై వచ్చిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. స్కూల్‌లో విద్యా ప్రమాణాలు, భద్రతా చర్యలు సమృద్ధిగా ఉన్నాయని ఆయన వివరించారు. ఇప్పటివరకు ఎలాంటి అధికార సంస్థల నుంచి నోటీసులు లేదా అభ్యంతరాలు రాలేదని పేర్కొన్నారు.అధికారులు అవసరమైతే పూర్తి స్థాయి విచారణ జరిపేందుకు తమ పాఠశాల సిద్ధంగా ఉందని తెలిపారు. నిజానిజాలు వెలికితీసేందుకు తాము పూర్తిగా సహకరిస్తామని చెప్పారు. తప్పుడు వార్తలు ప్రచారం చేసి పాఠశాల ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిజమైన సమాచారం తెలుసుకొని స్పందించాలని ప్రజలకు సూచించారు.

## అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక బహిరంగ వేలం .

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

తహసీల్దార్ బూర్గంపహాడ్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండలం లోని బూర్గంపహాడ్ గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 40 ట్రాక్టర్ ట్రిప్పులు మరియు నాగినేనిప్రోలు గ్రామంలోఅక్రమంగా నిల్వ చేసిన 43 ట్రాక్టర్ ట్రిప్పులు మొత్తం :83 ట్రాక్టర్ ట్రిప్పులుకు,రెవిన్యూ శాఖ, ఏడి మైనింగ్ శాఖ,మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ది:09/04/2026 నాడు ఉదయం: 11:00, గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుంది. మండల ప్రజలు మరియు ఆసక్తి కలిగిన వారందరు వేలం పాటలో పాల్గొనవలసిందిగా తెలియజేయుచున్నారు, తాసిల్దార్ బూర్గంపాడు

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 42 లక్షల 50 వేలతో జజ రోడ్లు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు



జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఏప్రిల్ 8)

బీర్పూర్ మండల కేంద్రంలో 12 లక్షలతో ,చర్లపల్లి గ్రామంలో 5లక్షలతో రంగాసాగర్ గ్రామంలో 4లక్షలతో కండ్ల పల్లి గ్రామంలో 7 లక్షల 50 వేలతో కమ్మునురు గ్రామంలో 5లక్షలతో తుంగురు గ్రామంలో 9లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో మాజీ ఖజజజ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు ఈఈ లక్ష్మణ్ రావు ఎవ మిలింద్ ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో భీమయ్యా సర్పంచులు రాజగోపాల్ రావు,హరీష్,మసీదు తిరుపతి,సాగర్,సత్తెమ్మ సురేందర్,తోట శ్రీనివాస్,నాయకులు వెంకటేష్ యాదవ్ నారపాక రమేష్ మహిపాల్ రెడ్డి శ్రీనివాస్ రావు రామకిస్టూ గంగాధర్ అశోక్ శ్రీనివాస్ గంగరాజం ఉప సర్పంచ్ లు మల్లేశం,లింగన్న, రవి,గంగన్న,మాజీ సర్పంచులు నరేందర్,రవి,సంపత్,ప్రభాకర్, ఆర్ ఐ లు,ాజు లు,
గ్రామ మండల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠ పోరులో గుజరాత్‌దే విజయం..

ఢిల్లీ: ఐపీఎల్ 2026 (ఫ్లూ)లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్ (+బయిఖితీఫ్ ంత్ఖుఅం) ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది.

లక్ష్యఛేదనలో ఢిల్లీ 209/8 స్కోరు చేసింది. కేఎల్ రాహుల్ (92; 52 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. పాథుమ్ నిశాంక (41; 24 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్) రాణించాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ (41లి; 20 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించినా ఢిల్లీకి ఓటమి తప్పలేదు. గుజరాత్ బౌలర్లలో రషీద్ ఖాన్ 3, ప్రసిద్ధ్ కృష్ణ 2, సిరాజ్ ఒక వికెట్ పడగొట్టారు.

చివరి ఓవర్ సాగిందిలా..

ఢిల్లీ విజయానికి చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరం కాగా.. గుజరాత్ 11 పరుగులే చేసి రెండు వికెట్లు కోల్పోయింది. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఆ ఓవర్‌లో తొలి బంతికి విప్రాజ్ నిగమ్ ఫోర్ బాది తర్వాత బంతికే ఔటయ్యాడు. మూడో బంతికి సింగిల్ (కుల్‌దీప్) రాగా.. నాలుగో బాల్‌ను మిల్లర్ సిక్సర్‌గా మలిచాడు. చివరి రెండు బంతుల్లో విజయ సమీకరణం రెండు పరుగులు కాగా.. ఐదో బంతికి సింగిల్ తీసే అవకాశమున్నా మిల్లర్ అందుకు నిరాకరించాడు. ఆఖరి బాల్‌కు పరుగులేమీ రాకపోగా.. కుల్‌దీప్ యాదవ్ రనౌటయ్యాడు.

దీంతో గుజరాత్ ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సీజన్‌లో టైటాన్స్‌కు ఇది తొలి విజయం. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లలో టాప్-4లో ముగ్గురు అర్ధ శతకాలు బాదారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (70; 45 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), జోస్ బట్లర్ (52; 27 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు), వాషింగ్టన్ సుందర్ (55; 32 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలు సాధించారు. సాయి సుదర్శన్ (12), గ్లెన్ ఫిలిప్స్ (14లి) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ 2, లుంగి ఎంగిడి, కుల్‌దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు.





# వైభవ్‌ను ఇంకా వెయిట్ చేయించొద్దు: బీసీసీఐకి మాజీ ఆటగాడి సూచన



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్‌లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడిని జాతీయజట్టులోకి తీసుకోవాలని భారత్ మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు. తాజాగా ముంబయిపై జరిగిన మ్యాచ్‌లో అతడు 14 బంతుల్లో 39 పరుగులు బాదాడు. దీంతో వైభవ్‌ని జాతీయజట్టుకు ఎంపిక చేయడంలో ఎదురుచూడాల్సిన అవసరం లేదంటూ ఇర్ఫాన్ బీసీసీఐకి సలహా ఇచ్చాడు.

“సూర్యవంశీ ఓ యువ సంచలనం. 15 ఏళ్ల వయసులో వైట్‌బాల్ క్రికెట్‌లో ఇలాంటి ప్రదర్శన మరెక్కడా చూడలేం. ‘నేను గత సంవత్సరం బుమ్రా బౌలింగ్‌లో ఔట్ అయ్యాను. ఇప్పుడు అతడి బౌలింగ్‌లో నేను ఎక్కువ స్కోర్ చేసేందుకు ఎదురుచూస్తున్నా’ అని ఇంతకుముందు సూర్యవంశీ చెప్పాడు. చెప్పిందే చేసి చూపించాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో బుమ్రాని ఎదుర్కోవడం కష్టం. కానీ సూర్యవంశీ ఇప్పుడు ఆ గోల్‌ని రీచ్ అయ్యాడు. కాబట్టి ఈ కుర్రాడిని ఎక్కువకాలం వేచి ఉంచాల్సిన అవసరం లేదు. టీమ్ ఇండియాలోకి తీసుకోవడం ఉత్తమం. ఇలా అయితే అతడు 20 ఏళ్ల పాటు వృత్తిలో కొనసాగగలడు” అంటూ ఇర్ఫాన్ పేర్కొన్నాడు.

ఈ ఏడాది వరుస ఐపీఎల్ మ్యాచుల్లో సూర్యవంశీ రాణిస్తున్నాడు. ఇటీవల సీఎస్‌కేపై 17 బంతుల్లో 52 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. తాజాగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 14 బంతుల్లో 39 పరుగులు చేశాడు.

## ధ్రువ్- తనీషా జోడీ శుభారంభం

నింగ్బో (చైనా): ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన తొలి రౌండ్లో ఈ జంట 21-14, 11-21, 21-15తో ఫువానత్- బెన్యపా (థాయ్‌లాండ్) జంటపై నెగ్గి ప్రిక్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. మిగతా మ్యాచ్‌ల్లో రోహన్ కపూర్- గద్దె రుత్విక శివాని జోడీ 13-21, 19-21తో సూన్ హువాత్- షెవాన్ జెమీ (మలేసియా) జంట చేతిలో, అషిత్ సూర్య- అమృత ద్వయం 16-21, 15-21తో వాంగ్ తీన్- లిమ్ సీన్ (మలేసియా) జోడీ చేతిలో పరాజయం చవిచూశాయి. బుధవారం ప్రారంభమయ్యే సింగిల్స్‌లో లక్ష్యసేన్, పి.వి.సింధు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.



# ముకేశ్-పలక్ స్వర్ణ గురి

గ్రానడా (స్పెయిన్): అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ షూటర్ ముకేశ్ నేలవల్లి జోరు కొనసాగుతోంది. ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ ప్రపంచకప్‌లో అతడు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో పలక్‌తో కలిసి స్వర్ణం కైవసం చేసుకున్నాడు. ఫైనల్లో ముకేశ్ ద్వయం 487.7 పాయింట్లతో జూనియర్ ప్రపంచ రికార్డు సృష్టిస్తూ అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలో చో గయున్-సంగ్ (కొరియా, 483) జోడీ పేరిట ఉన్న రికార్డును అధిగమించింది. క్వాలిఫికేషన్లో 581 పాయింట్లతో రెండో స్థానాన్ని దక్కించుకున్న ముకేశ్ జోడీ.. ఫైనల్లోనూ జోరు ప్రదర్శించింది. తుది పోరులో ముకేశ్ 244.7 పాయింట్లు.. పలక్ 243 పాయింట్లు సాధించారు. మరోవైపు క్వాలిఫికేషన్లో అగ్రస్థానంలో నిలిచిన కిన్‌యున్-కయ్ హు (చైనా, 586) జంట ఫైనల్లో తడబడింది. 484.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. వెరోనిక మజోర్-అకోస్ కరోలి (హంగేరి, 414.9) జోడీ మూడో స్థానాన్ని దక్కించుకుంది.



## రామవరప్పాడులో ఏడో రోజుకు చేరిన 'అమ్మ-నాన్న మజ్జిగ' పంపిణీ





**రామవరప్పాడు: గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ 'పితృదేవోభవ' క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామవరప్పాడులో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం బుధవారంతో విజయవంతంగా ఏడో రోజుకు చేరుకుంది. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ 'అమ్మ-నాన్న మజ్జిగ' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.నేటి కార్యక్రమానికి దాతలుగా ఉప్పల పరమేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చి బాటసారుల దాహం తీర్చేందుకు వారు చేసిన ఆర్థిక సహకారాన్ని క్లబ్ సభ్యులు కొనియాడారు.శ్రీ వెంకమ్మ పేరాంటలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మజ్జిగ పంపిణీని అధికారికంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

"ఎండలుమండిపోతున్న ఈ సమయంలో బాటసారులకు, కార్మికులకు చల్లని మజ్జిగ అందించడం ఎంతో పుణ్యకార్యం. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ వారు నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరం" అని పేర్కొన్నారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమ విజయంలో క్లబ్ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. క్లబ్ అధ్యక్షులు జూలూరు నాగేశ్వరరావు, సెక్రటరీ వుడత్తు నరేంద్ర మాట్లాడుతూ..

సమాజ సేవలో భాగంగానే ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దాతల సహకారంతో దీనిని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తమ్మన సుబ్బారావు, మాదాల రాఘవయ్య పాల్గొని పంపిణీ చేశారు.

దాహంతో అల్లాడుతున్న బాటసారులు, వాహనదారులు, కూలీలు ఈ వినియోగించుకుని నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## పూర్తి అయిన బిజెపి పార్టీ కుక్కునూరు వేలేరుపాడు మండలాల ప్రశిక్షణ తరగతులు.







**- జిల్లా మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న రెండు మండలాల కార్యకర్తలు.**

**కుక్కునూరు- వేలేరుపాడు,**
**8 ఏప్రిల్ 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

కుక్కునూరు మండలంలో బిజెపి కార్యకర్తలకు శిక్షణ నిమిత్తం 7 మరియు 8 తారీకులలో ప్రశిక్షణ కార్యక్రమాలు బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించటం జరిగింది.

మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గొప్పతనం అందులో బీజేపీ పార్టీ పాత్ర గురించి సవివరంగా కార్యకర్తలకు వివరించడం జరిగింది . అదేవిధంగా బిజెపి పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి అయినా వంక కాంచనమాల నేటి రాజకీయాలలో సోషల్ మీడియా పనితీరు గురించి వివరించారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నివాస్ బిజెపి ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న వివిధ రకాల పథకాలు వాటి ప్రయోజనాల గురించి కార్యకర్తలకు వివరించారు. ఎస్ ఐ ఆర్ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ అయిన చిటికెన రమేష్ గారు ఎస్ ఐ ఆర్ గురించికార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించారు. ఏలూరు జిల్లా బిజెపి యువమోర్చా కార్యదర్శి అయిన సురేష్ గారు పార్టీ యొక్క చరిత్రను పార్టీ యొక్క విశిష్టత గురించి కార్యకర్తలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తల యొక్క విధివిధానాలు బిజెపి కార్యకర్త అంటే ఏమిటో తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండలం నుండి జిల్లా ధార్మిక సెల్ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కేవీఎన్ దొర, మండల సీనియర్ నాయకులు తూము వెంకన్న, గుత్తా లక్ష్మణరావు, బిక్కసాని బుచ్చయ్య చౌదరి, పొక్కుల నాగేశ్వరరావు, దుద్దుకూరి కృష్ణార్జున రావు, బొల్లు రాము, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బిట్ట అప్పారావు, మండల కార్యదర్శులు వేముల శేషగిరి యాదవ్, చెరువు కట్ల సతీష్ కుమార్, బాల మణికంఠ, యువ నాయకులు బొల్లు చైతన్య, తంగేళ్లపల్లి నాగేశ్వరరావు, మాదా బత్తుల మణికంఠ,తదితరకార్యకర్తలునాయకులుపాల్గొన్నారు . వేలేరుపాడు మండలం నుంచి మండల అధ్యక్షులు ఓలేటి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల తాళ్లపల్లి సమీపంలో మహిళ పాప దుర్ఘటన: కుడికాలువ లో దూకి మరణం





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 08**

మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామ సమీపంలోని కుడి కాలువలో గుర్తు తెలియని మహిళ పాప ఉదయం సుమారు11గంటల ప్రాంతంలో నడుము కు కట్టుకొని దూకి మరణించింది. బుధవారం జరిగిన ఈ దుర్ఘటన స్థానిక ప్రజలలో షాక్‌ను సృష్టించింది.

స్థానికులు పలువురు వారిని కాపాడే ప్రయత్నం చేశారు.

కానీ, అప్పటికే పాప మృతి చెందినట్టు తేలింది. విజయపురి సౌత్ ఎస్సై అశోక్ మరియు పోలీసు బృందం సంఘటన స్థలానికి చేరుకొని పోస్ట్ మార్టం కోసం శవాన్ని బయటపెట్టి దర్యాప్తు చేస్తోంది.

పాప గుర్తింపు కోసం స్థానికుల సహకారం కోరుతున్నారు. ఎవరికైనా వీరి వివరాలు తెలిస్తే విజయపురి సౌత్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలి కోరారు. సంప్రదించవలసిన నంబర్: 9440900884.

## కుందుర్పి లో వెలిసిన భైరవ, బసప్ప విగ్రహాలు.

**కుందుర్పి ఏప్రిల్ 8,జనసముద్రం న్యూస్:**

కుందుర్పి లో స్థానిక గ్రామ చివరన వినాయక స్వామి భైరవ పిడుదల బసప్ప రాతి విగ్రహాలు మూడు పక్క పక్కన వెలిశాయి. ఈ క్రమంలోనే ఒక పెద్ద బండరాయిపై పిడుదల బసప్ప దేవుడిగా కొలువు ది రేలా భక్తులు, రైతులు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో పూజించేవారు. పశువుల గోమరులు,పి దుదలు, పురుగులు వంటి వి పడేవి. తద్వారా ఈ పశువులకు వీటిని తాకిన నేపథ్యంలో పిడుదలు పురుగులు గోధుమలు ఇబ్బందులు పశు వులను ఎదుర్కొనేవి. వీటి నుంచి విముక్తి కోసం రైతులు పిడుదల బసప్ప స్వామివారికి పూజలు చేసి తీర్థాన్ని పశువుల గాడికి చల్లితే నివారణ అవుతాయని గట్టి నమ్మకం అన్నదాతలుకు కలదు. పిడుదల బసప్ప ప్రక్కనే బండరాయి పైన సుందరంగా చెక్కబడిన కాలభైరవుడు శిల్పా అద్భుతంగా వెలిసింది. కాలభైరవుడు విగ్రహం





పుర్రెల దండతో నాలుగు చేతులు కలిగి వెలిసేలా ఉన్నట్టు భైరవుడు దర్శనం ఇస్తారు. భైరవుడు వాస్తవం అష్టదశలో వెలసి ఉంటాడు ఎక్కడైనా కాలభైరవుడు ఆలయాలు వెలసడం చాలా అరుదుగా ఉంటాయి. ఇతను శివాని హంసతో ఉద్భవించారు. భైరవుడు కుడి చేతిలో దండం, ఖడ్గం ఎడమ చేతిలో త్రిశూలం తెగిపోయిన రాక్షస తలలును పట్టుకొనేలా దర్శనంతో కనిపిస్తారు. భైరవుడు తన వాహనం శునకంతో కలిసి ఎక్కడైనా వెలుస్తాడు.క్రయ క్షయ కారణంగా కనిపించడం లేదు. శివ పురాణం ప్రకారం మేరకు కాలభైరవుడు శివ గణుడు, ఇతను శివుడు జట జుఠిన వెలసిన వీరభద్ర స్వామి తో పాటు దక్షును పైన దక్షుడు పైన జరిగిన సమరంలో కాలభైరవుడు పాల్గొన్న విషయం పాఠకులకు విధితమే.

## శిరిడి సాయి వసతి మందిరం నందు మజ్జిగ వితరణ

**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 08/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక రాజుపాలెం నాలుగు బొమ్మల సెంటర్ వద్ద గల శ్రీ శిరిడి సాయి వసతి మందిరం నందు బుధవారం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. బోడ సూర్యనారాయణ, సుబ్బరాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

వేసవి ఎండల దృష్ట్యా బాటసారులకు, భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఏపీ ప్రభుత్వవిప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

విజయవాడలోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన రూ. 8,86,387 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాలను అందజేశారు.

వైద్యం కోసం ఆర్థిక సహాయం కోరిన ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరయ్యాయి. సూరంపల్లి గ్రామానికి చెందిన గోశాల కోటేశ్వరమ్మకు రూ. 3,50,000, బాపులపాడుకు చెందిన షేక్ సమీనాకు రూ. 3,50,000, గజ్జల మోహన్ రామ్ కృష్ణకు రూ.





70,000, రామవరప్పాడుకు చెందిన రుద్రపాటి డేవిడ్ ట్రూమన్ బాబుకు రూ. 66,734, గన్నవరానికి చెందిన పెండెం చిట్టిబాబుకు రూ. 49,653 మొత్తాల పోసి పత్రాలను ఎమ్మెల్యే చేతుల బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద లో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట ఒక వరం లాంటిదని ఆయన చెప్పారు.

## క్రమశిక్షణ తో భావోద్వేగాలతో ముగిసిన శిక్షణ తరగతులు
## తరగతుల్లో తమ యొక్క అనుభవాలను చెప్పిన ప్రతినిధులు




**జనసముద్రం న్యూస్,సేవాగ్రాం(విశాఖ బ్యూరో)**

3రోజుల సర్వోదయ శిక్షణ శిబిరం సర్వోదయ కార్యచరణ చర్చలతో వినోద కార్యక్రమాలతో ఘనంగా ముగిసినవి,,ప్రశాంత్ గుజ్జరు ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి,,తరగతుల్లో పాల్గొన్న ప్రతినిధులు భవిష్యత్తులో సర్వోదయ వ్యాప్తికి తాము ఏవిధమైన కార్యాచరణను రూపొందించుకున్నారు.

అనే దానిని తెలియపరిచారు,,అనంతరం సర్వోదయ నాయకులు తరగతుల్లో పాల్గొన్న ప్రతినిధులకు ప్రశంస పత్రాలను అందించారు,,

ఈ కార్యక్రమంలో సర్వోదయ నాయకులు భూపేష్,భజరంగ్,ప్రశాంత్ గుజ్జరు,షేక్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు,,మొత్తం కార్యక్రమం అవినాష్ కక్కడే ఆద్వర్యంలో జరిగినది,,

## ఏబిఎన్ రాధాకృష్ణపై సుమోటోగా కేసు నమోదు చేయాలి: జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్

**గన్నవరం, ఏప్రిల్ 08: జన సముద్రం ప్రతినిధి సురేష్**

ఏబిఎన్ ఆంధ్రజ్యోతిలో 'కొత్త పలుకు' పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు పార్టీ ముఖ్య నేతల కుటుంబ సభ్యులపై అసభ్యకర రాతలు రాసిన రాధాకృష్ణపై ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కట్టాలని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు.

వైఎస్ఆర్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో బుధవారం రామవరప్పాడులోని ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం




జరిగింది.

**ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ..**

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత నీచమైన భాషలో కథనాలు వడ్డించడంపై మండిపడ్డారు. రాధాకృష్ణకు మహిళలంటే గౌరవం లేదని, చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకుండా మరింత దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు బెదిరించడం సిగ్గుచేటని ఆమె ధ్వజమెత్తారు. మహిళలను కించపరిచిన రాధాకృష్ణ విషయంలో కూటమి నేతలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నేతలు మేడిపల్లి ఝాన్సీ రాణి, ఈదా పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో ప్రతిభ చూపిన శ్వేత

**జనసముద్రం న్యూస్,సేవాగ్రాం,(విశాఖ బ్యూరో)**

గుజరాత్ నుంచి పాల్గొన్న సర్వోదయ యువ మహిళా సభ్యురాలు సర్వోదయ శిక్షణ తరగతుల్లో నిర్వహించిన చర్చ కార్యక్రమాల్లో వినోద కార్యక్రమాల్లో సామాజిక మాధ్యమాల్లో సర్వోదయ శిక్షణ తగతుల సమాచారాన్ని షేర్ చేయడంలో తన యొక్క ప్రతిభను ప్రదర్శించినందుకు పలువురూ శ్వేత గెహ్లోట్ మనోజ్ కుమార్ ను ప్రశంసించారు,,ఈ సందర్భముగా శ్వేత మాట్లాడుతూ తాను ఒక్క సర్వోదయలోనే కాకుండా తమ కాలేజీ లో నిర్వహించే పోటీల్లోని ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలోని ముందు ఉంటాను అని చెప్పింది,



## పోస్టల్ అధికారుల నిర్లక్ష్యం

**జనసముద్రం ఎమ్మిగనూరు న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8**

నందవరం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తూ మరియు వారి వ్యవహారిక సైలి కూడా పోస్టల్ ప్రజా సేవకులకు అంతరాయం కలుగుతుంది అని సమాచారం.


అలాగే పిఎం విశ్వకర్మ కిట్లు పంపిణీ విషయంలో కూడా ప్రజల నుండి అక్రమంగా లంచాలు వసూళు చేస్తున్న పోస్టల్ అధికారులు.. ఇలాంటి అనేక అంశాల పైన అభియోగాలు రావడం వల్ల నేడు 10:30గాటి కి పోస్ట్ ఆఫీస్ ను పర్యవేక్షణ చేయడం జరిగింది. పర్యవేక్షణ చేసిన తర్వాత ముఖ్యంగా తెలిసింది ఏమిటి అని అంటే ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు మరియు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు గ్రామ మండల ప్రజలు మరియు పాత్రికేయులు అందరూ





కలిసి నందవరం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ను సందర్శించారు అని తెలిసింది.అక్కడ జరుగుతున్నటువంటి సమస్యల పట్ల విచారణ చేయగా పోస్ట్ ఆఫీస్ లో ఉన్న అనేక సమస్యల పైన చర్చలో భాగంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ ఆఫీసర్ ఎమ్మిగనూరు వారునీ సంప్రదించి అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలన చేయండి అని చెప్పడం జరిగింది.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ ఆఫీసర్ ఎమ్మిగనూరు వారు వచ్చి అక్కడ జరుగుతున్న విషయాలను అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి నిర్ణయాలను పై ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్తామని తెలియ చెప్పడం జరిగింది ...

## గురజాల ఏపీ మోడల్ స్కూల్లో చేరేందుకు ఈనెల 12న జరుగనున్న ప్రవేశ పరీక్ష



ప్రిన్సిపాల్ వి. ఉషా శ్రీ

**జనసముద్రంన్యూస్, గురజాల, ఏప్రిల్ 8 ;**

గురజాల నియోజకవర్గంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఈనెల (ఏప్రిల్)12వ తేదీన 6వ తరగతి లో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. ఉషా శ్రీ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 12వ తేదీ ఉదయం 10 గం.లకు ప్రారంభమవుతుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక బ్లాక్ పెన్ మరియు ప్యాడ్ తీసుకొని రావాలని సూచించారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన తెదేపా నేత దొండపాటి విజయ్ కుమార్



**మైలవరం ఏప్రిల్ 8: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ని తెదేపా యువనేత, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ విజయాలను, పథకాల అమలుతో ప్రజల్లో ఉన్న ప్రభుత్వంపై పాజిటివిటి ఉందని లోకేశ్ కు వివరించినట్లు తెలిపారు.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, కూటమి గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ వివరించినట్లు తెలిపారు.

## కరెంట్ ఆఫీస్ కి వెళ్లే మార్గంలో డ్రైనేజీ సమస్య





**నరసాపురం ఏప్రిల్ 08**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం 216 జాతీయ రహదారి నుండి నరసాపురం కరెంట్ ఆఫీస్కు వెళ్లే మార్గంలో డ్రైనేజీ సమస్య దీర్ఘకాలికంగా తీవ్ర రూపం దాల్చింది. రహదారి గుండా స్థానిక ప్రజలకు కరెంట్ ఆఫీస్ కి వెళ్లే అధికారులు ఫోర్ వీలర్ సహాయంతో ఇదే రహదారి గుండా ప్రయాణిస్తుంటారు.

ఈ రహదారిలో ప్రస్తుతం అద్వాన పరిస్థితి నెలకొంది అటువైపుగా ప్రయాణించే ప్రయాణికులు ఈ వ్యవహారం పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ నీరు రహదారిపై అటువైపుగా ప్రయాణించే ప్రయాణికులు కరెంట్ ఆఫీస్ కై వివిధ పనులు నిమిత్తం వచ్చే స్థానిక ప్రజలు ప్రయాణికులు ఇబంధికరం గా ఉందని విమర్శలు గుప్పిస్తున్నారు.

ఇప్పటికైనా నరసాపురం మున్సిపాలిటీ అధికారులు ఈ చిన్నపాటి సమస్యనుపరిష్కరించాలని స్థానిక ప్రజలు కార్యాలయానికి వచ్చే ప్రయాణికులు కోరుతున్నారు.

## ఏ పి ఎం గా బాధ్యతలు స్వీకరించిన కే జ్యోతిరాణి




**మొగల్తూరు ఏప్రిల్ 08 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు వెలుగు ఏ.పీ.ఎం.గా కె.జ్యోతి రాణి వెలుగు కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా నూతనముగా పదవి చేపట్టిన ఏ.పి.ఎం కె జ్యోతి రాణి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ విప్. స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సహకారంతో జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు మొగల్తూరు వెలుగు ఏ.పీ.ఎం.గా బాధ్యతలు విధులు సక్రమంగా నిర్వర్తించి మొగల్తూరు వెలుగు ఏ పీఎం గా పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వెలుగు కార్యాలయంలో ఏ.పీ.ఎం.గా పదవి బాధ్యతలు స్వీకరించిన కె జ్యోతి రాణి కి మొగల్తూరు మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు వనమాల కనకదుర్గ వెలుగు కార్యాలయ లో పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మర్యాద పూర్వకముగా సి.సి.లు డి ఆనంద్ కుమారి, దంపన బోయిన విజయలక్ష్మి, సీ.సీ. కె.సత్యనారాయణ తదితరులు పరిచయం చేసుకున్నారు.

## కుక్కునూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.


### కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు.




**కుక్కునూరు, 8 ఏప్రిల్ 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కుక్కునూరు మండల కేంద్రంలో ప్రధాన కూడలి నందు కుక్కునూరు గ్రామపంచాయతీ అధికారులు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మండల కేంద్రానికి పలు గ్రామాల నుండి ప్రజలు వివిధ రకాలైన పనులకు వస్తూ ఉంటారు. ఈ వేసవికాలంలో మంచినీరు కొరకు వారు ఇబ్బంది పడకూడదు అని కుక్కునూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మరియు నిర్వహణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల తాసిల్దార్, మండలాభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది, ఎన్ డి ఏ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములి శెట్టి యుగంధర్, కూటమి కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## హత్య కేసులో 5 మందికి జీవిత ఖైదు...!!




**నెల్లూరు, ( గూడూరు ) ఏప్రిల్ 8,జనసముద్రం జిల్లా ప్రతినిధి**

గూడూరు రూరల్ పరిధిలోని చవట పాలెం గ్రామంలో 2020 సంవత్సరం జనవరి 5 వతేదిన మానసిక దివ్యాంగురాలు షేక్. పర్వీన్ ను హత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. జనవరి 6 వ తేదీ 2020 లో గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ ఘటనలో నిందితులైన దుగ్గన బోయిన. సాయి శివ కుమార్ , గోవింద స్వామి వెంకటేష్ , ముద్దూరు. శరత్, సుబ్రమల్లి. వినోద్ కుమార్ , చల్లా. కృష్ణయ్య లకు బుధవారం నెల్లూరు 8 వ జిల్లా న్యాయస్థానం 5 మందికి జీవిత ఖైదు మరియు ప్రతి నిందితుడు 6 వేల రూపాయలు జరిమానాను విధిస్తూ తీర్పు ను వెల్లడించింది. దీనిలో A 2 గోవింద స్వామి వెంకటేష్ అనారోగ్యంతో మరణించాడు.

## గూడూరు వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా రాధాకృష్ణ రాజీనామా.!!



**నెల్లూరు, ( గూడూరు ) ఏప్రిల్ 8, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం వీఆర్వోల సంఘం అధ్యక్ష పదవికి వగ్గాల. రాధాకృష్ణ రాజీనామా చేశారు. వీఆర్వోల సమస్యలు సకాలంలో పరిష్కరించలేకపోయినందున రాజీనామా చేసినట్లు ప్రకటించిన వీఆర్వోల సంఘం గూడూరు మండల అధ్యక్షులు వగ్గాల. రాధాకృష్ణ.గూడూరుగ్రామరెవిన్యూఅధికారిరాధకృష్ణ మాట్లాడుతూ,గూడూరు మండలం లోని వీఆర్వోల సమస్యలుపరిష్కారం కోసం, వారి సంక్షేమ అవసరాలకోసం నన్ను గూడూరు మండలఅధ్యక్షులు గా ఎన్నుకున్నారు అని, కానీ నేను ఆ సమస్యలు పరిష్కరించడం లో విఫలం అయ్యాను కాబట్టి నేను గూడూరు మండల గ్రామ రెవిన్యూఅధికారుల అసోసియేషన్ అధ్యక్షులుగా స్వచ్ఛందంగా పదవి నుండి తప్పుకుంటున్నాను అని, ఇంక వేరే ఎవరిని అయినా అధ్యక్షులు గా నియమించుకునుటకు నాకు ఎటువంటి అబ్యంతరం లేదు అని ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.

## మావిగన్. పార్టీ అరాచకాన్ని అదుపులో ఉంచండి..

### దేశం అధినేత కు కొమరా విజ్ఞప్తి..



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 8:**

అమరావతి రాజధాని స్థానంలో మావిగన్ ను .,రాజధానిగా చేయాలని ప్రతిపాదనను తెరపైకి తెచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా , దేశవ్యాప్తంగా నవ్వుల పాలు కావడంతో మావిగన్ పార్టీ నేతలు రోడ్లపైకి ఎక్కి నిరసనలు ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అని రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..

ఒంటిమిట్టలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం ఇంకా మూడు సంవత్సరాలు ఉందన్న విషయాన్ని మరిచి వైయస్సార్ పార్టీ నాయకులు నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతూ విద్వేష పూరిత ప్రసంగాలతో రెచ్చగొడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై దాడికి దిగడం, ఏబీఎన్ రాధా కృష్ణ కుటుంబం సభ్యులపై నీ జాతి నీచంగా

మాట్లాడుతూ ,ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలను చేస్తోందని అన్నారు. వైయస్సార్ పార్టీ మాజీ మంత్రులు కొందరు తమ నోటికి అడ్డు అదుపు లేకుండా దూషణల పర్వం కొనసాగించడం తో ఈ రాష్ట్రంలో ఒక ఆశాంతియుత వాతావరణం నెలకొనేలా చేస్తుందని అన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ జగన్ పార్టీ విద్వేషాలను రెచ్చగొడుతూ తాము అధికారం లోకి వస్తే అధికారుల భరతం పడతామని ప్రత్యక్షంగా బెదిరింపుల పర్వానికి దిగడం ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా లేదనే భావన కలుగ చేస్తుందని అన్నారు. పోలీస్ శాఖ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి వైఎస్సార్ పార్టీ నాయకుల విద్వేష ప్రసంగాలకు వారి దూకుడు చర్యలను అరికెట్టక పోవడం వల్లే రాధాకృష్ణ సంస్థలపై ఆ పార్టీ నాయకులు దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు , అరాచక వైయస్సార్ పార్టీ అక్రమవిధానాలకు ఆ పార్టీ నాయకుల దౌర్జన్యాలకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ కఠినంగా అణచి వేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు బడుగు బలహీన వర్గాలు అలాగే గ్రామస్థాయిలో ఉన్న పార్టీ శ్రేణులు భయభ్రాంతులకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తక్షణం ఎక్కడికక్కడ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి వైయస్సార్ పార్టీ అరాచకా లకు, అక్రమాలకు, దౌర్జన్యాలకు తక్షణం ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర మాజీ డైరెక్టర్ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏబీఎన్ మీడియా సంస్థలపై వైయస్సార్ పార్టీ చేసిన దాడిని విద్యావంతులు గమనిస్తున్నారని ఆ పార్టీకి తప్పక మళ్ళీ మళ్ళీ గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. మీడియా సంస్థల అధిపతిగా ఉంటూ మీడియా పై దాడులకు దిగడం అనైతికం అంటూ ఆయన దుయ్యబట్టారు.

## విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం రూ 19 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాప్ చైర్మన్ అనిమిని. రవి నాయుడు:శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 08,**

విజయవాడ లోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం (ఐ జి ఎం సి అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , విజయవాడ పార్లమెంటరీ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ తో కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారు.

అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణ ప్రాజెక్ట్లో భాగంగా స్టేడియంలో ఫ్లడ్లైట్స్తో 400 మీటర్ల 8-లేన్ సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, లైటింగ్ తో 200 మీటర్ల 6-లేన్ వార్మప్ ట్రాక్, అత్యాధునిక టెన్నిస్ కోర్టులు, అంతర్జాతీయ ప్రమాణాల బాస్కెట్‌బాల్ కోర్టులు, ఆర్టిఫిషియల్ గ్రాస్ ఫుట్‌బాల్ మైదానం, రాత్రి వేళల్లో శిక్షణకు పూర్తి లైటింగ్ సౌకర్యం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల





నిర్వహణకు తగిన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం (ఐ జి ఎం సి ను అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసిందని తెలిపారు.

ఈ సమగ్ర ఆధునీకరణ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం ఐ జీ ఎంసి స్టేడియం రాష్ట్రంలోని ప్రముఖ క్రీడా వేదికగా, జాతీయఅంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు కేంద్ర బిందువుగా అవతరించనుందని పేర్కొన్నారు.

అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ను క్రీడా రంగంలో దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రవి నాయుడు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా మౌలిక వసతుల నిర్మాణానికి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. యువనేత, ఐటీ & విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ యువత అభివృద్ధి, సాంకేతిక వినియోగం, క్రీడా రంగ ఆధునికీకరణకు విశేష ప్రాధాన్యం ఇస్తున్నారని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రపంచ స్థాయి క్రీడా అవకాశాలు కల్పించాలనే దూరదృష్టితో ఆయన కార్యాచరణ రూపొందిస్తున్నారని తెలిపారు.

## ట్రాన్స్ ఫార్మర్లు చోరీలో 6 గురు ముద్దాయిలు అరెస్ట్

- 350 కిలోల కాపర్ వైర్ స్వాధీనం
- " క్రైమ్ బ్రాంచ్ అడిషనల్ ఎస్పి శ్రీనివాసరావు"

**నెల్లూరు, (నాయుడుపేట)**
**ఏప్రిల్ 8, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఇటీవల కాలంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని జిల్లా పరిధిలోని పలు మండలాల్లో రైతులు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురైన సంఘటనలు జరిగాయి.

ఈ సంఘటనలో కారకులైన వారిని పట్టుకునేందుకు ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు క్రైమ్ బ్రాంచ్ అడిషనల్ ఎస్పీ ఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నిరంతర పర్యవేక్షణలో నాయుడుపేట అర్బన్ సిఐ వెంకటేశ్వరరావు, ఐ ఎస్, పోలీసుల బృందంతో చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్ల ముద్దాయిలను చాకచక్యంగా బుధవారం మల్లం రోడ్డు సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని అడిషనల్




ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. వారి నుండి చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ అంచనా విలువ4,20,000/-, మోటార్ సైకిల్ తో పాటుగా, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 35 ట్రాన్స్ఫార్మర్లు దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న ఆరుగురి ముద్దాయిలపై8 కేసులు నమోదయినట్లు పేర్కొన్నారు.

ముద్దాయిలుగా పట్టుపడ్డవి ఆరుగురు యువకులు ఎక్కడ దొరకకుండా, కేసులు నమోదు కాకుండా తిరుగుతున్న గ్యాంగ్ గుర్తించబడ్డారు. ప్రత్యేకించి అల్యూమినియంతో తయారైన ట్రాన్స్ఫార్మర్లను వదిలి, ప్రత్యేకించి పాత రాగి ట్రాన్స్ఫార్మర్లనే టార్గెట్ చేస్తూ,దొంగతనాలకుపాల్పడుతున్నట్లు వెల్లడించారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగినట్లయితే సంబంధిత పోలీస్ శాఖకు సకాలంలో సమాచారం అందించాలని సూచించారు. ముద్దాయిలను పట్టుకోవడంలో శ్రమించి కేసును చేదించిన పోలీసు సిబ్బందికి ఎస్పి సుబ్బరాయుడు రివార్డులు అందించనున్నట్లు కూడా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో క్రైమ్ బ్రాంచ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డి.ఎస్.పి చెంచుబాబు, అర్బన్ సిఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది ఆర్.వి రాజు, కె నాగూరయ్య,

రామ్మూర్తి, ఎస్.కె సోహెల్, భాను తేజ, తరుణ్ కుమార్, శ్రీనివాసులు తదితరులు ట్రాన్స్ఫార్మర్ల కేసులో ముఠాను పట్టుకోవడం చాకచక్యంగా వ్యవహరించారు.



# నేటి నుంచి సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు.

- నేడు వరుడు కానున్న స్వామి వారు.
-12న తిరు కల్యాణం.






**జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 8**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం శ్రీ వేంకటేశ్వర సంతాన వేణుగోపాల జగన్నాథస్వామి ఆలయంలో ఈ నెల 9 నుంచి 15 వరకు శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇందుకు ద్వారకాతిరుమల దేవస్థానం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణోత్సవాలు సమయం దగ్గర పడటంతో స్వామివారి వాహనాలను ,ద్వారాలను ముస్తాబు చేశారు. ఇప్పటికే ఆలయం పరిసరాల్లో చలువ పందిళ్లు ,విద్యుత్ దీపాలంకారాలు చేశారు. ఉత్సవాల్లో తొలి రోజు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలనుచేయడంతోఉత్సవాలుప్రారంభమవుతాయని ఆలయ ఈవో వై. భద్రాజీ తెలిపారు.

10న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణ.

11న శనివారం సాయంత్రం 6 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం.

12న ఆదివారం రాత్రి 8 గంటలకు స్వామివారి తిరుకల్యాణమహోత్సవంఘనంగానిర్వహిస్తామన్నారు

13న సోమవారం రాత్రి 7 గంటలకు తిమ్మాపురంలో గరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం,

14నమంగళవారం ఉదయం చక్రవారి, పూర్ణాహుతి, సాయంత్రం మౌనబలి, ధ్వజావరోహణ.

15న బుధవారం సాయంత్రం ద్వాదశ ప్రదక్షిణలు, రాత్రి 9 గంటలకు పుష్పయాగోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు.

**అధిక సంఖ్యలో భక్తుల తరలిరావాలి.**

వెంకటేశ్వర జగన్నాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలుఅంగరంగవైభవంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 12న దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తాం. యావన్మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొనాలని ఈవో కోరారు.



## ఘనంగా జరిగిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ళ వేడుక స్వామి వారిని దర్శించుకొన్న ప్రముఖులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 8:**

పల్నాడుజిల్లా,మాచర్లపట్టణంలోబహు ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులలో ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్, చెన్నకేశవ స్వామి దేవస్థాన ఛైర్మన్, కొమెర అనంత రాములు, ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ జెటిపిటి దుర్గా మహాలక్ష్మి ఉన్నారు.

## ప్రజల సమస్యలపై ఇంటింటికి సిపిఐ:- తూమ్ బుచ్చిరెడ్డి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 08: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని సిపిఐ ప్రజాభవన్ లో బుధవారం డిండి మండల కౌన్సిల్ సమావేశాన్ని తిప్పర్తి విజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి రాష్ట్ర సిపిఐ పార్టీ ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ప్రజల సమస్యలనుఅడిగితెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆదేశించడం జరిగింది. ఏప్రిల్ 1 నుండి ఇంటింటికి సిపిఐ ఉద్యమాలకు పోరాటాలకు చేయూతగా విరాళాలు ఇవ్వండి ఆదరించిపార్టీబలోపేతానికిఅందరూసహకరించాలని రాష్ట్రవ్యాప్తంగా గడపగడపకు సిపిఐ వెళ్తుందని ప్రజల సమస్యలే పరిష్కార ధ్యేయంగా ఈ మహత్తర




కార్యాన్ని తలపెట్టిందని మండలంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకు సిపిఐ వెళ్లాలని వారన్నారు. యుద్ధ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన మేరకు సక్సెస్ కాలేకపోయింది ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఒక్క ఫైల్ కూడా పరిష్కారం కాలేదు అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా రైతులు ఈ విషయంలో ఆఫీసర్ల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు వారి సమస్యలు పరిష్కారం అయ్యేది ఎప్పుడు రైతులు వెళ్లి రెవెన్యూ సదస్సుల సమస్యలపై అడిగితే వాటి గురించి మర్చిపోండి అవి పరిష్కారం కావు అని నిర్మొహమాటంగా అధికారులు రైతులకు చెప్పడం జరుగుతుందని వెంటనే పై అధికారుల స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్,సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిలు వంకేశ్వరం చక్రి,దుబ్బ లక్ష్మారెడ్డి,ఎండి బాబా,వై.మధుసూదన్ రెడ్డి,ఎల్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గిరిజన గ్రామ అభివృద్ధికి కృషి: సర్పంచ్ జ్యోతి నరసింహా







**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 08:**

పచర్లబోడు తండ /భువనగిరి మండలం లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో పచ్చర్లబోడుతండా గిరిజన గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి నరసింహ అన్నారు.

భువనగిరి మండలం పచ్చర్లబోడుతండా గిరిజన గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యేకు సర్పంచ్ బానోతు జ్యోతి నరసింహ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానని అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ రాజకీయాలకు అతీతంగా అందరికి సేవలందించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బానోతు నరసింహ, గుగూలోతు రజిత,పానుగోతు శ్రీనివాస్, గుగూలోతు బిక్కు,చంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీద్ బాబా క్రిస్టల్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ చైర్మన్ జన్మదిన కాలేజీ గ్రౌండ్లో వేసవి కాలం సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణి







**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 08:**

భువనగిరి పట్టణంలో మాజీద్ బాబా క్రిస్టల్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ చైర్మన్ జన్మదిన సందర్భంగా కాలేజీ గ్రౌండ్లో వేసవి కాలం సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణి ఈ కార్యక్రమంలో విద్యతో క్రీడాకారులు ముందుకు రావాలని. పిఈటి గోపాల్ సార్ . కోచ్ కుమార్ సార్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణి చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్. మాట్లాడుతూ మజీద్ బాబా మైనార్టీ నాయకులుమరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆ భగవంతుని మనసారా కోరుకుంటూ పేద ప్రజలకు మరియు విద్యార్థులకు స్వతహాగా ఆయన ఎన్నో కార్యక్రమాలు సేవలు చేసినాడు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్ రాజకీయంగా ఎదగాలని మనసారా వేడుకుంటున్నాం షేక్ వాజిద్ జనరల్ సెక్రెటరీ భువనగిరి పట్టణ సేవాదల్ అధ్యక్షులు డాకురి ప్రకాష్ సంఘం పద్మశాలి సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ చింతకింది శ్రీధర్ గ్రౌండ్ వాకర్స్ కాసు రామకృష్ణంరాజు సోమ రవీందర్ రెడ్డి రవీందర్ జితేందర్ శ్రీనివాస్ రాజశేఖర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 15న జువ్వలదిన్నెకు జగన్



**నెల్లూరు, ఏప్రిల్ 8, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బోగోలు మండలం లోని జువ్వలదిన్నెకు ఈనెల 15న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్ రానున్నారు. ఆయన ఆరోజు ఉదయం 10 గంటలకు జువ్వలదిన్నె చేరుకొని కష్టాల్లో ఉన్న మత్స్యకారులకు అండగా నిలిచి వారి గోడును స్వయంగా వినేందుకు జగన్ వస్తుండడంతో స్థానిక మత్స్యకారులలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. తమ సమస్యలను జగనన్న దృష్టికి తీసుకెళ్లేందుకు మత్స్యకారులు గ్రామం మొత్తం భారీ ఎత్తున సిద్ధం అవుతుంది. అదేవిధంగా తమ నాయకుడు జగన్ వస్తుండడంతో వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు ఇప్పటికే పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు

## ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పై ఫైర్ అయిన సర్నాల తిరుపతిరావు.




**మైలవరం ఏప్రిల్ 8: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు సెంట్రల్ నియోజకవర్గాల పార్లమెంట్ పరిశీలకులు అయినా సర్నాల తిరుపతిరావు ఆంధ్రజ్యోతి రాధాకృష్ణవి దుర్మార్గపు మాటలు వైఎస్ఆర్ సి పి శ్రేణుల భార్యల పట్ల ఇంత దుర్మార్గంగా మాట్లాడతారా?

రాధాకృష్ణ మాటలు తప్పని చెప్పకుండా చంద్రబాబు, లోకేష్, పవన్ సమర్ధిస్తారా.

మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు మహిళలకు ఏ బి ఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలని కోరారు.

ఎ బి ఎన్ రాధాకృష్ణ పై ఫైర్ అయిన రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గల పార్లమెంట్ పరిశీలకులు సర్నాల తిరుపతిరావు .

## ఆన్లైన్ బెట్టింగులకు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాసరావు..



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.08.**

గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగవరప్పాడు చివరనున్న చాయ్ అడ్డాను వేదికగా చేసుకొని కొంతమంది యువకులు ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందినది. ఈ మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బంది సదరు ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి పై కేసు నమోదు చేయడమైనది. అదేవిధంగా, ఆ ప్రదేశంలో ఏర్పాటు చేసిన టీవీలు మరియు స్క్రీన్లను పోలీసు సిబ్బంది సహాయంతో తొలగించారు. సదరు చాయ్ అడ్డాను నిర్వహిస్తున్న యజమాన్యని కూడా హెచ్చరించడమైనది.

## ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలుగా నియమితులైన యూకే సుహాసిని



**ఎమ్మిగనూరు జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 8**

ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన శ్రీ యూకే వీరేంద్ర సతీమణి శ్రీమతి యూకే సుహాసిని, ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియామకం పొందడంపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారం మరియు ఆశీస్సులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమెకు ఈ బాధ్యతలు రావడం పట్ల ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ, శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించే దిశగా సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి భారీగా విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 8 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.18,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఈవో యర్రం శెట్టి .భద్రాజి దాతలకు స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

**ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ...**

స్వామివారి అనుగ్రహంతో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి మా వంతు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈవో మాట్లాడుతూ... ఇప్పటివరకు దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి మొత్తం రూ.1.47 కోట్లు రూపాయలు విరాళంగా అందించారు . సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించి,స్వామివారి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఈ క్రమంలో ఏఈవో మెట్టపల్లి దుర్గారావు, అన్నదానం సూపర్డెంట్ కోటగిరి కిషోర్, ఆలయ సూపర్డెంట్ ఐ. వెంకట రామారావు, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన ముదిగొండ ఎల్లేష్



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 08: డిండి :-**

నల్లగొండ జిల్లా నకేరకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ఎన్నికైన సందర్భంగా బుధవారం నకేరకల్ పట్టణంలోని ఆయన స్వగృహంలో నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలానికి చెందిన మాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ముదిగొండ ఎల్లేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పాత కంబాలపల్లి మాజీ సర్పంచ్ మద్దిమడుగు రవి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నకేరకంటి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం,ఏప్రిల్,09,2026

# ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు, సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

## కొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్లను అందజేత.:-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 8 :**

ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది, ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఒక రౌండ్ టోపీ, కళ్ళజోడు, ఒక వాటర్ బాటిల్, 30 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 60 మాస్క్ లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు





నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. విధుల పరంగానైనా, వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా, తమ దృష్టికి తీసుకురావాలని
సూచించారు. ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు, తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకై భాద్యతగా విధులు నిర్వరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రామవరప్పాడులో ఏడో రోజుకు చేరిన 'అమ్మ-నాన్న మజ్జిగ' పంపిణీ

**రామవరప్పాడు: ఏప్రిల్ 08, జనసముద్రం న్యూస్**

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ 'పితృదేవోభవ' క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామవరప్పాడులో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం బుధవారంతో విజయవంతంగా ఏడో రోజుకు చేరుకుంది. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ 'అమ్మ-నాన్న మజ్జిగ' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.నేటి కార్యక్రమానికి దాతలుగా ఉప్పల పరమేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చి బాటసారుల దాహం తీర్చేందుకు వారు చేసిన ఆర్థిక సహకారాన్ని క్లబ్ సభ్యులు కొనియాడారు.శ్రీ వెంకమ్మ పేరంటలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మజ్జిగ పంపిణీని అధికారికంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
"ఎండలు మండిపోతున్న ఈ సమయంలో బాటసారులకు, కార్మికులకు చల్లని మజ్జిగ అందించడం ఎంతో పుణ్యకార్యం. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ వారు నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరం" అని పేర్కొన్నారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమ విజయంలో క్లబ్ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. క్లబ్ అధ్యక్షులు జూలూరు నాగేశ్వరరావు, సెక్రటరీ వుడత్తు నరేంద్ర మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగానే ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దాతల సహకారంతో దీనిని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తమ్మన సుబ్బారావు, మాదాల రాఘవయ్య పాల్గొని పంపిణీ చేశారు.
దాహంతో అల్లాడుతున్న బాటసారులు,
వాహనదారులు, కూలీలు ఈ వినియోగించుకుని నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మినీ మీటింగ్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం

**జనసముద్రం న్యూస్ , యాదాద్రి భువనగిరి జిల్లా:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనిప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్లఐలయ్యసంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం మినీ మీటింగ్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఇండ్ల నిర్మాణాల ప్రగతిని విప్ బీర్ల ఐలయ్య సమీక్షించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కళ నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇండ్లకు గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు





తీసుకోవాలని సూచించారు. వంగపల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు కరెంట్, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీరాములు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి భా పులే జయంతి ఉత్సవాల సందర్భంగా కమిటీ ఏర్పాటు,

**జనసముద్రం న్యూస్ , యాదాద్రి భువనగిరి జిల్లా:**

ఈ నెల 11 న జరుగబోయే మహాత్మ జ్యోతి భా పులే జయంతి సందర్భంగా, భువనగిరి పట్టణంలోని (చాళుక్య రాఘవేంద్ర) హోటల్లో, పూలే జయంతి ఉత్సవాల కమిటీ నీ అన్ని పార్టీల ,కుల సంఘాల, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, ప్రకటించటం జరిగింది.
జ్యోతి భా పులే జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలు గా పట్టణ మున్సిపల్ "చైర్ పర్సన్" "తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్"గారిని,
గౌరవ సలహాదారులుగా, పొత్నక్ ప్రమోద్ కుమార్ ,అతికం లక్ష్మి నారాయణ గౌడ్ ,పెంట నరసింహ , సుర్వీ శ్రీనివాస్ గౌడ్ ,గొట్టిపముల బాబురావు



మాటూరి అశోక్ ,కొత్త బాలరాజు ,మాటూరి బాలేశ్వర్ ,కన్వీనర్ :కొత్త నరసింహ స్వామి, ,కో కన్వీనర్లుగా దేవరకొండ నర్సింహ చారి ,దరిపల్లి ప్రవీణ్ కుమార్ , పంచేద్దుల బల్ రామ్ , పిట్టల బాలరాజు,సబంకర్ వెంకటేష్ ,బెండ శ్రీకాంత్,
సిరికొండ శివకుమార్ ,యేషాల అశోక్,మాయ కృష్ణ ,జిన్న మల్లేష్ ,కూర శివ కుమార్,రత్న పురం పద్మ ,,సిద్ధుల పద్మ,లను, నియమిచకోవటం జరిగింది.
ఇట్టి సమావేశంలో అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, కలిసి పాల్గొని, పూలే ఉత్సవాలను జయప్రదం చేయాలని, జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో జరగబోయే జయంతికి
పార్టీలకతీతంగా బీసీ ప్రతినిధులందరూ, బీసీ కుల సంఘాల నాయకులందరూ, బీసీ విద్యార్థులు బీసీ ఉద్యోగులు బిసి మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి కోరింది. ఈ కార్యక్రమంలో వివిధ బిసి కులాలకు చెందిన నాయకులు అన్ని రాజకీయ పార్టీల బిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపమజీద్ బాబా జన్మదిన వేడుకలు పాల్గున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 8 :**

భువనగిరి పట్టణం లోని స్థానిక ఎ కేప్యాలస్ లో నిర్వహించిన ఎంఏ మజీద్ బాబా గారి జన్మదిన వేడుకలు లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గున్ని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ఎంఏ మజీద్ బాబా వ్యాపారం రంగం లో నే కాకుండా రాజకీయశీ గా నుకు చాలా సహకారం ఉన్నది అని తెలీలేదు ఈ సందర్భంగా వారికి వారి కుటుంబం సభ్యులు పై అ అల్లా ఆశీస్సులు ఉండాలి అని అ భగవంతుడు ని వేడు కున్నారు ఈ కార్యక్రమం లో గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ మున్సిపల్






చైర్మన్ తాంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ డిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ బెండ లాల్ రాజ్, పోతంశెట్టి మంజూల ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు మండలం అధ్యక్షులు ఎలామినేటి కృష్ణ రెడ్డి కౌన్సిలర్ ఎండీ షఫీక్ అహ్మద్ లాయిక్ అహ్మద్ బురహన్ , అలీం అజార్ ఫహీమ్ ఆరిఫ్ తదితరులు పాల్గున్నారు .

# ఆన్లైన్ బెట్టింగులకు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాసరావు.

**జనసముద్రం న్యూస్ , కృష్ణాజిల్లా .ఏప్రిల్.08.**



గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగవరప్పాడు చివరనున్న చాయ్ అడ్డాను వేదికగా చేసుకొని కొంతమంది యువకులు ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందినది. ఈ మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బంది సదరు ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సందర్భంగా ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి పై కేసు నమోదు చేయడమైనది. అదేవిధంగా, ఆ ప్రదేశంలో ఏర్పాటు చేసిన టీవీలు మరియు స్క్రీన్లను పోలీసు సిబ్బంది సహాయంతో తొలగించారు. సదరు చాయ్ అడ్డాను నిర్వహిస్తున్న యజమాన్యని కూడా హెచ్చరించడమైనది.

# పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్!

- విద్యార్థి డిబార్
- విద్యార్థి పై కేసు నమోదు చేసిన డిఈఓ నాగలక్ష్మి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి శ్రీనివాస్,**
**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 8:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదవ తరగతి విద్యార్థి ఒకరు సెల్ ఫోన్ సాయంతో పరీక్ష రాస్తుండడం స్థానికంగా కలకలం రేపింది.
మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర పరీక్ష నిర్వహిస్తున్నారు.
ఈ పరీక్షల్లో భాగంగా సుజాతనగర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పరీక్ష కేంద్రంలో, విద్యార్థి సెల్ ఫోన్ తీసుకొచ్చి, వాట్సప్ ఆధారంగా సమాధానం రాస్తుండగా గుర్తించారు. వెంటనే మాల్ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థిని డిబార్ చేసి, మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు డిఈఓ నాగలక్ష్మి తెలిపారు. అయితే ఆ విద్యార్థి ముందు రోజే పరీక్షా కేంద్రానికి సెల్ ఫోన్ తీసుకొచ్చి దాచినట్లు తేలింది. దీనితో అట్టి విద్యార్థి ముందుగా సిద్ధం చేసుకున్న వాట్సాప్ లో చూస్తూ రాస్తున్నాడని , గుర్తించినట్లు సమాచారం. మంగళవారం 10వ తరగతి పరీక్షకు జిల్లాలో 12,728 విద్యార్థులకు గాను 12,700 మంది హాజరు కాగా, 28 మంది పరీక్షకు హాజరు కాలేదని డిఈఓ తెలిపారు.

# సుజాతనగర్లో రేషన్ డీలర్ పై కేసు నమోదు వివరాలు వెల్లడించిన డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 8:**

సుజాతనగర్ లో రేషన్ డీలర్ పై కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల అధికారి డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్ వివరాలు వెల్లడించారు. రికార్డులో కంటే రేషన్ బియ్యం నిల్వలు అధికంగా ఉండడంతో, పౌరసరఫరాల అధికారులు మంగళవారం రేషన్ డీలర్ పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురంలో లావుడ్యా చందర్ కు చెందిన రేషన్ షాపులలో డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సుజాతనగర్లో రేషన్ షాపులో 49.50 క్వింటాళ్ళు, అదేవిధంగా పాత అంజనాపురం రేషన్ షాపులో 28.50 క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉన్నట్లు తేలడంతో, కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్అంబేద్కర్ పూల మల వేసి నివాళులు అర్పించిన డి ఎస్ డి ఓ





**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 8:**

భువనగిరి పట్టణం లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మహనీయులు ఉచ్చవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం లో భాగంగా ఈ రోజు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐతీ
అంబేద్కర్ గారికి పూల మల వేసి నివాళులు అర్పించరు ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి సాహితి. సూపర్డెంట్ జోతిర్వమై ఏ ఎస్ డబ్ల్యూ సుమంత్ వార్డెన్ శైలజ ఆనంద్ సుని విశ్వనాతం సైదుల జహంగీర్ ఉచ్చవ కమిటీ సభ్యులు ఇటకాల దేవేందర్ శివ లింగం కర్తల శ్రీను బట్టు రాంచంద్రయ్య బర్రె జహంగీర్ నర్సింహ రవి వర్ధన్ శంకర్ రామ కృష్ణ కుతడి సురేష్ తదితరులు పాల్గున్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పరికరాల పంపిణీ సీతంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక ఉపేందర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 8 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలంలో గల, సీతంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో , జాతీయ ఉపాధి కార్యక్రమంలో భాగంగా, బుధవారం ఉపాధి కూలీలకు గ్రామ సభ నిర్వహించారు.
గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీతంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక ఉపేందర్ చేతుల మీదుగా, ఉపాధి హామీ కూలి సంఘాలకు, ఉపాధి పరికరాలైన గడ్డపార, పార, తట్టలు పంపిణీ చేశారు. సీతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి బి వసంత ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో, ఉపాధి హామీ కూలీలు కొండపల్లి



నాగేశ్వరరావు, ముక్కెర అంజయ్య, ముక్కెర రాము, అంకిశెట్టి రామకృష్ణ, దొడ్డి వెంకటయ్య, ఆకుల ఊపి, తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో 4 ఇసుక ట్రాక్టర్లు,2 బైకులు సీజ్



**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 08: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని బాపన్ కుంట వద్ద బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్ లను,వాటికి రక్షణగా వస్తున్న రెండు బైకులను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసినట్లు సీఐ బీసన్న తెలిపారు.నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.పట్టుబడిన ట్రాక్టర్లు,బైకులు మండలంలోని ప్రతాప్ నగర్, జ్యత్య తండాకు చెందినవిగా, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram